



షణ్ముఖ

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక






సంపుటి : 2  సంచిక : 48  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  బుధవారం 5 ఫిబ్రవరి 2025  పేజీలు 8  : వెల 5/-  ఒంగోలు

VOLUME : 02  ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE  Wednesday 5 Februry 2025 PAGES : 8 PRICE : 5/-



# వ్యాపారులపై వేధింపులు వద్దు

**పన్ను ఎగవేతలు ఉండొద్దు..**

**రెవెన్యూ ఆదాయం అంచనా రూ.1.02 లక్షల కోట్లు**

**సరికొత్త విధానాలతో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం పెంచాలి**

**అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశం**



**అమరావతి**

రాష్ట్రం మళ్లీ కోలుకుని అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వంలోని ఆదాయార్జన శాఖలు ఉత్తమ ఫలితాలు రాబట్టాలని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ఖజానాకు రాబడులు పెంచేందుకు సరికొత్త ఆలోచనలు చేయాలని సీఎం చెప్పారు. రాష్ట్రాన్ని ఆర్థిక కష్టాల్లోంచి బయట పడేసేందుకు సమర్థవంత చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సాధారణ పనితీరుతో, సాధారణ లక్ష్యాలతో రొటీన్‌గా పనిచేస్తే ఫలితాలు రావని...వినూత్న ఆలోచనలతో పనిచేయాలని సిఎం అన్నారు. టెక్నాలజీ వాడకం ద్వారా రెవెన్యూ ఆర్జనలో లోపాలను సరిదిద్ది ఆదాయం పెంచాలని సిఎం సూచించారు. వాణిజ్య పన్నుల విభాగంలో పన్ను ఎగవేతలపై అధికారులు చెప్పిన అంశాలపై సిఎం మాట్లాడుతూ....ఏ ఒక్కరూ పన్ను ఎగవేతకు పాల్పడకుండా చూడాలన్నారు. అలా అని వ్యాపారులను వేధింపులకు గురి చేయవద్దని సిఎం సూచించారు. వనరులు, ఆదాయ వృద్ధిపై ముఖ్యమంత్రి మంగళవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. సంక్షేమ కార్యక్రమాలకు, అభివృద్ధి పనులకు ఆర్థిక వనరులు ఎంతో కీలకమని...దీన్ని దృష్టిలో పెట్టుకుని - మిగతా3లో



## నిర్మాణంలో ఆగిపోయిన ఇళ్ళకు బిల్లులు చెల్లిస్తాం

**లక్ష్మీ నరసింహ స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన అనంతరం మీడియాతో గృహనిర్మాణ శాఖ మంత్రి పార్థసారధి**

**ఆగిరపల్లి**

ఆగిరపల్లి మండలం ఆగిరపల్లి గ్రామంలో వేంచి ఉన్న శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహస్వామి వారి సన్నిధిలో రథ సప్తమి వేడుకలు రంగ రంగ వైభవంగా జరిగాయి. స్వామి వారి రథ సప్తమి ఉత్సవాలకు మంగళవారం ఉదయం ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కొలుసు పార్థసారధి మొదటిగా గ్రామ ప్రజలు నాయకులు పెద్దలు మహిళలు చిన్నారులు కోలాట భజనలతో భాజా భజింత్రాలతో మేల తాలాలతో బాణా సంచల వెలుగులతో పూల వర్షంతో ఘనంగా స్వాగతం పలికిన - మిగతా3లో

# ఉగాది నుంచి పీ4 విధానం అమలు



**అమరావ**

పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన పీ4 విధానాన్ని ఉగాది పండుగ నుంచి ప్రారంభిచనున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. పీ4 విధానం ద్వారా సమాజంలో ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది...అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతనివ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని సీఎం అన్నారు. దీనిపై సమగ్ర విధి విధానాలను రూపొందించేందుకు ప్రజల నుంచి సలహాలు, సూచనలు, అభిప్రాయాలను తీసుకునేందుకు ప్రత్యేకంగా పోర్టల్‌ను తీసుకురావాలని అధికారులను సీఎం ఆదేశించారు. పేదరిక నిర్మూలన విషయంలో ప్రజల అభిప్రాయాలు, ఆలోచనలను తీసుకుని పీ4 విధానాన్ని అమలు చేయనున్నట్లు సీఎం తెలిపారు. సచివాయంలో ప్లానింగ్ శాఖపై సమీక్ష సందర్భంగా పీ4 కార్యక్రమం ప్రారంభంపై అధికారులతో చర్చించారు. పారిశ్రామిక వేత్తలు, ఎన్ఆర్ఐలతో పాటు కొంత ఉన్నత స్థాయిలో ఉన్నవారు పేదలకు సాయం చేసేందుకు ముందుకొస్తున్నారని....వీరందరినీ ఒక గొడుగు కిందకు తెచ్చి పీ4 విధానం అమలు - మిగతా3లో



## తిరుమలలో వైభవంగా రథసప్తమి

**సూర్యప్రభవాహనంపై శ్రీ మన్నారాయణుడి అభయం**


**తిరుమల**

సూర్య జయంతిని పురస్కరించుకుని మంగళవారంనాడు తిరుమలలో రథసప్తమి ఉత్సవాన్ని టీటీడీ వైభవంగా నిర్వహించింది. ప్రతి ఏటా మాఘ శుద్ధ సప్తమినాడు ఈ ఉత్సవాన్ని తిరుమలలో అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఒకే రోజున శ్రీమలయప్ప స్వామివారు సూర్యప్రభ, చిన్నశేష, గరుడ, హనుమ, కల్పవృక్ష, సర్వభూపాల, చంద్రప్రభ వాహనాలపై అనుగ్రహించడం విశేషం. ఈ కారణంగా ఈ ఉత్సవాన్ని అర్థ బ్రహ్మోత్సవం, మినీ బ్రహ్మోత్సవం, ఒకరోజు బ్రహ్మోత్సవంగా పిలుస్తుంటారు. రథసప్తమి పర్వదినాన్ని తిరుమలలో క్రీ.శ 1564 నుండి జరుపుతున్నట్లుగా శాసనాధారాలు ఉన్నాయి. సూర్యోదయం నుండి చంద్రోదయం వరకు వివిధ వాహనాలపై స్వామివారిని వేంచేపు చేస్తారు. సూర్యప్రభ వాహనం – (ఉదయం 5.30 నుండి 8 గంటల వరకు) : అత్యంత ప్రధానమైన రథసప్తమి వాహనసేవ - మిగతా3లో

## పేదరిక నిర్మూలనే తమ ప్రధాన ధ్యేయం



- గతంలో ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామాలకు 16 పైసలు చేరేవి
- రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ
- లోక్ సభలో ప్రధాని మోదీ స్పీచ్
- రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని వెల్లడి
- గత ప్రభుత్వాలపై విమర్శనాస్త్రాలు
- గత పదేళ్ల కాలంలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటికి తీసుకువచ్చాం



## రాహుల్ చైనా వ్యాఖ్యలపై రాజ్‌నాథ్ నిప్పులు

- "జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో రాహుల్ గాంధీ బాధ్యతారహిత వ్యాఖ్యలకు పాల్పడడం విచారకరం
- భారత భూభాగం ఏదైనా చైనా చేతుల్లోకి వెళ్లిందంటే అది ఆక్సాయ్ చిన్‌లోని 38,000 చదరపు కిలోమీటర్ల భూభాగం మాత్రమే.

# మొరాయిస్తున్న మన మిత్ర




**విజయవాడ**

బటన్ నొక్కితే పౌర సేవలు అందిస్తానని యువగళం పాదయాత్రలో ప్రజలకు హామీ ఇచ్చానని దానిని నెరవేర్చేందుకు వాట్సాప్‌లోనే పౌర సేవల్ని అందించేందుకు మెటాతో వాట్సాప్ సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్టు ఏపీ ఐటీ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ కోసం మెటాతో పలు మార్లు చర్చలు జరిపామని, అక్టోబర్ 23, 24న ఒప్పందం చేసుకుని డిసెంబర్ నెలకల్లా సేవల్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నా, నెల రోజులు ఆలస్యంగా వాట్సాప్ సేవల్ని ప్రారంభిస్తున్నట్టు లోకేష్ చెప్పారు.మొదటి విడతలో 161 సేవలు, రెండో విడతలో 360రకాల సేవల్ని వాట్సాప్‌లోనే అందిస్తామని చెప్పారు. సర్టిఫికెట్ల మీద క్యూ ఆర్ కోడ్‌లతో జారీ చేస్తామని, వాటిని స్కాన్ చేస్తే వాటి వివరాలు ఏపీ ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ప్రత్యక్షం అవుతాయని, నకిలీ పత్రాలను సృష్టించే అవకాశం ఉండదని లోకేష్ వివరించారు. రెవిన్యూ, మునిసిపల్, ఎండోమెంట్ సేవల్ని వాట్సాప్‌లో అందిస్తామన్నారు. టీటీడీ మినహా అన్ని దేవాలయాల సేవల్ని వాట్సాప్‌లో అందిస్తామన్నారు.ఆర్టీసీ సేవలు కావాలంటే ఏఐ బోట్ సేవలు కూడా అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. పాదయాత్రలో ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు ఎదురయ్యే చెడు అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ,ప్రజలకు - మిగతా3లో

# నిర్మాణంలో ఆగిపోయిన ఇళ్ళకు బిల్లులు చెల్లిస్తాం

-మొదటిపేజీ తరువాయి

గ్రామస్తులు అనంతరం మంత్రి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు తదనంతరం భక్తులకు అన్న ప్రసాదాలు అందజేసిన మంత్రి అనంతరం మంత్రి కొలుసు పార్థసారథి కి దుశ్శాలువతో పూల దండలతో సన్మానించిన గ్రామ పెద్దలు అనంతరం మంత్రి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా అష్టైస్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని స్వామి వారికి ప్రార్థించానన్నారు వచ్చే ఏడాది స్వామి సన్నిధి మరింత అభివృద్ధి చేస్తామన్నారు, త్వరలో రూ,2 కోట్ల తో నిర్మించే ఘాట్ రోడ్డు ప్రారంభిస్తామన్నారు, స్వామి వారి సన్నిధిని సకల సౌకర్యాలతో అభివృద్ధి చేస్తామన్నారు, గ్రామంలో కల్వర్టు త్వరలో నిర్మిస్తానని,ప్రత్యేక నిధులతో సి, సి, రోడ్లు నిర్మిస్తున్నట్లు మంత్రి అన్నారు, గతంలో 2014- 2019 ప్రభుత్వంలో నిర్మించిన ఇళ్లకు కూడా డబ్బులు ఇచ్చే బాధ్యత నాది అన్నారు, గ్రామంలో ఒక్క పూరిల్లు లేకుండా వచ్చే మార్చి నుండి రూ,3.50లక్షలతో పక్కా ఇళ్లు కట్టిస్తానని మంత్రి తెలిపారు

అర్హులైన అందరికీ పక్కా ఇళ్లు అర్హులైన అందరికీ పెన్షన్లు, అర్హులైన వికలాంగులందరికి పెన్షన్లు ఇప్పించే బాధ్యత నాది అని అన్నారు స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు,

ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ అందరి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు.

నూజివీడు నియోజకవర్గ ప్రజలు, జిల్లా ,రాష్ట్ర ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు స్వామి వారి ఆశీస్సులతో రాష్ట్రంలోని, జిల్లాలోని ప్రతీ కుటుంబం సుఖ సంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు. అలాగే రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రజలు సహకరించాలన్నారు.కోరిన కోరికలు తీర్చే స్వామి శోభనాచల స్వామి

ఆశీస్సులతో ప్రకృతి వైపరీత్యాలు తొలగి ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలన్నారు. స్వామి వారి ఆశీస్సులతో పాడి పంటలు విరివిగా పండి రాష్ట్ర ప్రజానీకం సుఖ సంతోషాలతో వర్థిల్లాలని అన్నారు స్వామి వారి చల్లని దీవెనలు రాష్ట్ర ప్రభుత్వంపై ఉండి తద్వారా ప్రజలకు మంచి పరిపాలన అందాలన్నారు.స్వామి వారి ఆశీస్సులతో ప్రజలకు అంతా మేలు జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు తెలుగుదేశం జనసేన కూటమి నాయకులు గ్రామ పెద్దలు భక్తులు, స్వామి వారి ఆశీస్సులు పొందారు.

# మొరాయిస్తున్న మన మిత్ర

-మొదటిపేజీ తరువాయి

సౌకర్యవంతంగా ప్రభుత్వ సేవలను అందుకునేలా వాట్సాప్ సాయంతో సర్టిఫికెట్లను అందించే ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్టు లోకేష్ చెప్పారు.తొలివిడతలో 161 రకాల సేవల్ని వాట్సాప్ ద్వారా అందించేందుకు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. భవిష్యత్తులో అన్ని రకాల ప్రభుత్వ సేవల్ని వాట్సాప్‌లోనే అందించేందుకు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు.

తొలిరోజే వాట్సాప్ పేజీ క్రాష్?

మనమిత్ర పేజీని ప్రారంభించిన వెంటనే పెద్ద ఎత్తున ప్రజల నుంచి స్పందన లభించింది. ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా నేరుగా వాట్సాప్‌లోనే అన్ని రకాల సేవల్ని పొందవచ్చని ప్రకటించారు. గతవారం మనమిత్రను ప్రారంభించక ముందు కొంత స్పందించినా ఆ తర్వాత అది మొరాయించింది. పెద్ద ఎత్తున ప్రజలు రకరకాల సేవల కోసం ప్రయత్నించడంతో రద్దీ పెరిగినట్టు చెప్పారు. ఆ తర్వాత నాలుగైదు రోజులు గడిచినా పరిస్థితిలో మార్పు లేదు.వాట్సాప్ ద్వారా పౌర సేవల్ని రాష్ట్ర ప్రభుత్వం గత వారం లాంఛనంగా ప్రారంభించింది. దీనికోసం 95523 00009 నంబరు సేవ్ చేసుకుని వాట్సాప్‌లో ఆ నంబరులో కావాల్సిన సేవలు పొందవచ్చు. ఊతి అని మెసేజ్ చేయగానే సేవల జాబితా ప్రత్యక్షం అవుతుంది.తొలివిడతలో 161 రకాల సేవల్ని వాట్సాప్ మనమిత్ర ద్వారా నేరుగా ప్రజలకు అందిస్తారు. ఇందులో దేవాలయ సేవల బుకింగ్, ప్రజాఫిర్యాదుల స్థితిని తెలుసుకోవడం, ఏపీఎస్‌ఆర్టీసీ టిక్కెట్ల బుకింగ్, విద్యుత్ బిల్లుల చెల్లింపు, సిఎంఆర్ఎఫ్ సేవలు, రెవిన్యూ, హెల్త్, పోలీస్ శాఖల సేవలు ఉంటాయి. రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో లబించే సేవల్ని వాట్సాప్‌లోనే బుక్ చేసుకోవచ్చు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ పోర్టల్ ద్వారా చేసిన ఫిర్యాదుల స్థితిని మనమిత్ర వాట్సాప్ పేజీలో తెలుసుకోవచ్చు. ఏపీఎస్‌ఆర్టీసీ టిక్కెట్ల బుకింగ్, రద్దు సేవల్ని పొందవచ్చు.ఏపీలోని మూడు టెలికం డిస్కమ్‌లకు




సంబంధించిన విద్యుత్ బిల్లులలను చెల్లించవచ్చు. ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తుల స్థితిని తెలుసుకోవచ్చు. సిడిఎంఏ సేవల్ని మనమిత్రలో పొందవచ్చు. రెవిన్యూ శాఖ ద్వా?రా అందించే పలు రకాల సేవల్ని వాట్సాప్‌లోనే పొందే అవకాశం ఉంటుంది. ఆరోగ్య శ్రీ సేవలకు సంబంధించిన సేవల్ని కూడా వాట్సాప్‌లోనే పొందవచ్చు. పోలీస్ శాఖ అందించే వివిధ రకాల సేవల్ని వాట్సాప్‌లోనే పొందవచ్చని ప్రకటించారు.ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళాల్సిన అవసరం లేకుండానే వాట్సాప్‌లోనే కావాల్సిన సేవలు లభిస్తాయని చెప్పారు. వాట్సాప్‌కు ఫిర్యాదు కూడా చేయాల్సిన పని లేకుండా సేవలు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. వాట్సాప్ సేవల్ని ప్రారంభించిన తొలినాళ్లలో సాంకేతిక సమస్యలు ఎదురవుతాయని వాటిని అధిగమిస్తామని ప్రభుత్వం వివరించారు. మెటా పూర్తి ఉచితంగా ఏపీలో గవర్నెన్స్‌లో భాగస్వామ్యం వహిస్తోందని, ఇందుకోసం ప్రభుత్వ పర్యవేక్షణలో ఏపీలోనే సొంతంగా మెటా సర్వర్లను కూడా ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు.మనమిత్రను ప్రారంభించిన తొలినాళ్లలోనే మెటా సేవల్లో అంతరాయం కలగడంతో ప్రజల్లో అనాసక్తత నెలకొంది. జనన, మరణ ధృవీకరణలు వాట్సాప్‌లోనే వస్తాయని ప్రకటించారు. ప్రస్తుతం అందుబాటులోకి తెచ్చిన ఏ సేవల్ని ఎంచుకున్నా తిరిగి మెయిన్ మెనూకు వెళ్లిపోవడం, స్పందన లేకుండా ఉండిపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. వీలైనంత త్వరా వీటిని పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

# బరి తెగించిన ప్రైవేట్ వర్శిటీలు

**గుంటూరు :** తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ విద్యా సంస్థల్లో ఒకటైన కేఎల్ యూనివర్శిటీలో నాక్ ఏ ప్లస్ గ్రేడింగ్ కోసం ముడుపులు చెల్లించిన ఘటనలో సీబీఐకు దొరికి పోవడం కలకలం రేపింది. ప్రతిష్టాత్మక విద్యా సంస్థలో సరిగ్గా అడ్మిషన్లు మొదలయ్యే సమయానికి జరిగిన వ్యవహారం వెనుక ఏమి జరిగిందనేది ఆసక్తికరంగా మారింది. ఉమ్మడి ఏపీలో ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలల్లో ఒకటైన కేఎల్‌ఈ తర్వాత కాలంలో డీమ్డ్ వర్శిటీగా ఎదిగింది.విజయవాడకు దగ్గర్లో గుంటూరు జిల్లా వడ్డే శ్వరంలో ఉన్న కేఎల్ డీమ్డ్ విశ్వ విద్యాలయంలో యూజీసీ న్యాక్ తనిఖీలు గత నెలాఖర్లో జరిగాయి. నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ తనిఖీలు నిర్వహించి యూనివర్శిటీకి గ్రేడింగ్ ఇవ్వాల్సి ఉంటుంది.ఐదేళ్ల పాటు ఈ గ్రేడింగ్ చెల్లుబాటులో ఉంటుంది. నాక్ గ్రేడింగ్ ఆధారంగా విద్యా సంస్థల్లో విద్యార్థులు అడ్మిషన్లు ఉంటాయి. ఈ క్రమంలో యూజీసీ తనిఖీల కోసం పంపించే నాక్ కమిటీలో తమకు అనుకూ లమైన ప్రొఫెసర్లే సభ్యులుగా ఉండటంతో పాటు యూనివర్శిటీకి అనుకూలంగా నివేదిక ఇచ్చేందుకు ప్రయత్నాలు చేశారు.దాదాపు నెల రోజులుగా జరుగుతున్న ఈ వ్యవహారంపై సీబీఐ మొదటి నుంచి దృష్టి సారించింది. కాలేజీలో సిబ్బందిలో నెలకొన్న అంతర్గత విభేదాల నేపథ్యంలో సీబీఐకు పక్కా సమాచారం ఎప్పటికప్పుడు అందినట్టు తెలుస్తోంది. దీంతో పాటు ఏటా నాలుగువేల మందికి పైగా కేఎల్ యూనివర్శిటీలో అడ్మిషన్లు పొందుతున్నారు. ప్రైవేట్ డీమ్డ్ యూనివర్శిటీలు యూజీసీ గ్రేడింగ్‌లు, రేటింగ్‌లను ప్రతిష్టాత్మకంగా భావిస్తుంటాయి. ఏపీలో ఇటీవల పెద్ద సంఖ్యలో ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలు డీమ్డ్ యూనివర్శిటీలు, ప్రైవేట్ యూనివర్శిటీలుగా ఏర్పాటవుతున్నాయిప్రైవేట్/ డీమ్డ్ యూనివర్శిటీల నిర్వహణ మొత్తం అయా సంస్థల పర్యవేక్షణలోనే ఉంటుంది. అనుమతులు మాత్రం యూజీసీ, ఏఐసీటీఈ వంటి ప్రభుత్వ సంస్థల నుంచి పొందాల్సి ఉంటుంది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం, యూజీసీలు జారీ చేసే రేటింగులను ప్రైవేట్ కాలేజీలు ప్రతిష్టాత్మకంగా భావించి అడ్డదారిలో వాటిని పొందడం రివాజుగా మారింది. దాదాపు అన్ని ప్రైవేట్ యూనివర్శిటీలు ఇదే బాటలో గ్రేడింగులు, నాక్ రేటింగులను తెచ్చుకోవడం పరిపాటిగా మారింది.ప్రైవేట్ యూనివర్శిటీల మధ్య నెలకొన్న ఆధిపత్య పోరుతో పాటు, అంతర్గత కుమ్ములాట నేపథ్యంలో నాక్ కమిటీల పర్యటనలపై సీబీఐకు




పక్కా ఆధారాలతో ఫిర్యాదులు అందాయి. దీంతో ఈ వ్యవహారంలో మొదటి నుంచి కన్నేసి ఉంచిన సీబీఐ పక్కా ఆధారాలు సేకరించి నాక్ తనిఖీలు జరిగే సమయంలో దాడులు చేసి గంటల వ్యవధిలో నిందితుల్ని రిమాండ్‌కు పంపింది.నాక్ కమిటీలో తమకు అనుకూలంగా నివేదిక ఇచ్చే వారు వచ్చేలా కేఎల్ వర్సిటీ యాజమాన్యం ముందుగానే వారితో కుమ్మక్కైంది. ఇందుకు యూజీసీ ప్రతినిధులతో ముందుగానే చర్చలు జరిపినట్టు సీబీఐ ఎఫ్ఐఆర్‌లో పేర్కొంది. ఈ కేసులో కేఎల్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఛైర్మన్‌తో పాటు డైరెక్టర్లు, న్యాక్ బృందంలో సభ్యులుగా ఉన్న వారిలో 10 మందిని సీబీఐ అరెస్ట్ చేసింది. వారిని ఆదివారం తెల్లవారుజామున విజయవాడలోని సీబీఐ కోర్టులో హాజరుపరిచారు. న్యాయస్థానం నిందితులకు 14 రోజులపాటు జ్యుడిషియల్ రిమాండ్ విధించడంతో వారిని విజయవాడ కోర్టుకు తరలించారు.కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్ (కేఎల్ ఎఫ్)ఛైర్మన్ కోనేరు సత్యనారాయణ, వైస్ ఛాన్సలర్ జీపీ సారథి వర్మలు.. న్యాక్ డైరెక్టర్ ఎం. హనుమంతప్ప, న్యాక్ మాజీ సలహాదారు ఎల్. మంజునాధరావు, సలహాదారు ఎం.ఎస్. శ్యామసుందర్‌లతో కలిసి కుట్రకు పాల్పడినట్టు సీబీఐ ఎఫ్ఐఆర్ పేర్కొంది. వారి ద్వారా సమాచారం తెలుసుకుని తమకు అనుకూలంగా ఉండే వారిని న్యాక్ తనిఖీ బృందంలో సభ్యులుగా చేర్పించుకున్నారు.జనవరి 18, 19 తేదీల్లో హనుమంతప్ప, మంజునాథరావులు విజయ వాడ రాగా, వారికి కోనేరు సత్యనారాయణ, జీపీ సారథి వర్మలు రూ.10 లక్షలు లంచంగా ఇచ్చారు. అందులో రూ.5 లక్షలు ఎం.ఎస్.శ్యామ్ సుందర్ వాటాగా ఇచ్చారు. మిగతా రూ.5 లక్షలు హనుమంతప్ప, మంజునాథరావులు తీసుకున్నారు.వారు ఇచ్చిన సమాచారంతో వర్శిటీ వైస్ ప్రెసిడెంట్ కోనేరు రాజా హరీన్, హైదరాబాద్ క్యాంపస్ డైరెక్టర్ ఎ. రామకృష్ణలు గత నెల 25న ఢిల్లీలో న్యాక్ తనిఖీ బృందం సభ్య సమన్వ యకర్త రాజీవ్ సిజారియాను ఢిల్లీలో కలుసుకున్నారు. న్యాక్ ఏ ప్లస్ గ్రేడింగ్ కోసం రూ.1.80 కోట్ల లంచం ఇవ్వాలని సిజారియా డిమాండ్ చేశారు. పలు దఫాలుగా జరిగిన చర్చల అనంతరం నివేదికను సమర్పించే సమన్వయకర్తకు అదనపు మొత్తం చెల్లించడంతో పాటు ఒక్కో సభ్యుడికి రూ.3 లక్షలు, ఒక ల్యాప్ ట్యాప్ చెల్లించేందుకు అంగీకరించారు. కమిటీ ఛైర్మన్ సమరేంద్రనాథ్ సాహు, రాజీవ్ సిజారియాలకు రూ.10 లక్షలు చొప్పున చెల్లించేలా ఒప్పందం చేసుకున్నారు. వివిధ మార్గాల ద్వారా లంచం సొమ్ము ముట్టజెప్పారు.తనిఖీల సమయంలో విజయవాడ న్యాక్ సమన్వయకర్త రాజీవ్ సిజారియా మరో రూ.60 లక్షలు డిమాండు చేశారు. దీంతో మరో రూ.15 లక్షలు చెల్లించారు. కమిటీ ఛైర్మన్ సమరేంద్రనాథ్ సాహు లంచం సొమ్ములో 75 శాతాన్ని బంగారం రూపంలో ఇవ్వాలని అడగ్గా వాటిని అలా మార్చి చెల్లించినట్టు పేర్కొన్నారు.సీబీఐ తనిఖీలు, అరెస్టుల నేపథ్యంలో కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకే షన్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ కోనేరు సత్యనారాయణ శనివారం రాత్రి అనారోగ్యంతో విజయవాడ సూర్యారావుపేటలోని ఓ కార్పొరేట్ ఆసుపత్రిలో చేరారు.

## వ్యాపారులపై వేధింపులు వద్దు

-మొదటిపేజీ తరువాయి

రోజువారీ ప్రోగ్రెస్ చూపేలా ఆదాయార్జన శాఖల్లో అధికారులు పనిచేయాలని సిఎం సూచించారు. గత ప్రభుత్వ విధానాలతో ప్రజల జీవన ప్రమాణాలు పడిపోయాయని.. ఆదాయం కోసం ప్రజలపై అదనంగా భారం మోపలేమని... ఆదాయార్జనలో మరింత మెరుగైన ఫలితాలు సాధించడం మినహా మరొక మార్గం లేదని సిఎం అన్నారు. కేంద్రం నుంచి నిధుల విషయంలో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నానని, 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగారియాను కలిసి గంటా 45 నిమిషాల పాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వివరించానని, ఈ తపనంతా రాష్ట్రం కోసమేనని సిఎం అన్నారు. అధికారులు కూడా దీన్ని అర్థం చేసుకుని పనిచేయాలని సిఎం సూచించారు. రెవెన్యూ రాబడులపై అధికారులు సీఎంకు ప్రజెంటేషన్ ఇచ్చారు. 2023-24 సంవత్సరానికి వాణిజ్య పన్నుల విభాగంలో మొత్తం రూ.41,420 కోట్లు రాగా...ఈ ఏడాది ఇప్పటి వరకు రూ.41382 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ విభాగంలో ఫిబ్రవరి, మార్చి నెలల్లో వృద్ధి ఉంటుందని అధికారులు తెలిపారు. అదే విధంగా గతేడాదితో పోల్చితే నూతన ఎక్సైజ్ విధానం కారణంగా ఈ శాఖలో ఆదాయం పెరుగుతుందని అధికారులు వివరించారు. ఇకపోతే మైనింగ్ శాఖలో ఇప్పటి వరకు అనుకున్న స్థాయిలో రెవెన్యూ పెరగలేదని అధికారులు వివరించారు. కోర్టు కేసుల పరిష్కారం, అనుమతుల మంజూరు వంటి చర్యల ద్వారా మైనింగ్ శాఖలో ఆదాయాన్ని పెంచాలని సిఎం అన్నారు. రాష్ట్రానికి ఉన్న మైనింగ్ వనరుల దృష్ట్యా...ఈ విభాగంలో అత్యధిక ఆదాయం రావాలని సిఎం అన్నారు.

2024-25 ఆర్థిక సంవత్సరానికి వ్యాట్, జీఎస్టీ, ఎక్సైజ్, వృత్తి-వాణిజ్య పన్నుల ద్వారా వచ్చే ఆదాయం స్వల్పంగా పెరుగుతుందని అధికారులు అంచనా వేశారు. మొత్తంమ్మీద 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ రూ.1,02,154 కోట్లు ఉండొచ్చని అధికారులు అంచనా వేశారు. ఆదాయార్జన విషయంలో ఇకపై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తానని...అధికారులు శాఖలను బలోపేతం చేసుకుని ఫలితాలు చూపాలని సిఎం చంద్రబాబు అన్నారు. ఈ సమీక్షలో ఆర్థికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉగాది నుంచి పీ4 విధానం అమలు

-మొదటిపేజీ తరువాయి

చేస్తామని చెప్పారు. ఇదే సమయంలో ప్రత్యేక సర్వే ద్వారా అట్టగుడున ఉన్న వర్గాలను గుర్తించి...వారికి సాయం అందేలా చేస్తామన్నారు. దీనికోసం అవసరమైన డేటాను సేకరించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పలువురు పారిశ్రామిక వేత్తలు తమ సొంత ఊళ్లు, మండలాలను అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చారని...అలా ఆసక్తి ఉన్న వారిని స్వయంగా ఆహ్వానించి...ఉగాది రోజున పీ4 కార్యక్రమాన్ని ఆవిష్కరిస్తామన్నారు. పబ్లిక్-ప్రైవేట్-పీపుల్స్-పార్ట్నర్‌షిప్ విధానం అమలు ద్వారా పేదరిక నిర్మూలకు అడుగులు వేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఆర్థికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్, ప్లానింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## తిరుమలలో వైభవంగా రథసప్తమి

-మొదటిపేజీ తరువాయి

సూర్యప్రభవాహనం. సర్వలోకాలకు చైతన్యాన్ని కలిగిస్తూ ఉదయించే శ్రీ సూర్య భగవానుడు తన ఉషారేఖలను ఉదయం 6.48 గంటలకు శ్రీవారి పాదాలపై ప్రసరించి అంజలి ఘటించాడు. ఈ వాహనసేవ అపురూప దృశ్యాన్ని తిలకించేందుకు ఉదయాత్పూర్వం నుండి ఎంతో ఆసక్తితో నిరీక్షిస్తున్న వేలాది మంది భక్తిపారవశ్యంతో పులకించారు. భక్తుల గోవిందనామస్మరణ మధ్య స్వామివారి వాహనసేవ వైభవంగా జరిగింది.

**ఆయురారోగ్యప్రాప్తి :**

సూర్యుడు సకలరోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు, ప్రకృతికి చైతన్య ప్రదాత. ఔషధీపతి అయిన చంద్రుడు కూడా సూర్యతేజం వల్లనే ప్రకాశిస్తూ వృద్ధి పొందుతున్నాడు. ఈ వాహనంలో శ్రీవారి చుట్టూ ఉన్న సూర్యప్రభ సకల జీవుల చైతన్య ప్రభ. సూర్యమండల మధ్యవర్తి శ్రీమన్నారాయణుడే. అందుకే సూర్యుని సూర్యనారాయణుడు అని కొలుస్తున్నాం. ఇంతటి మహాతేజఃపూర్ణమైన సూర్యప్రభ వాహనంలో ఉండే సూర్యనారాయణుడిని దర్శిస్తే ఇతోధిక భోగభాగ్యాలు, సత్సంతాన సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయి.

ఈ కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ బి.ఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, అడిషనల్ ఈఓ వెంకయ్య చౌదరి , పాలక మండలి సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ, ఎమ్మెస్ రాజు, శ్రీమతి పనబాక లక్ష్మి, శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, ఎన్. సదాశివరావు, శ్రీమతి సుచిత్ర ఎల్లా, నరేష్ , శాంతా రామ్ , రాజశేఖర్ గౌడ్ , శ్రీమతి రంగశ్రీ , శ్రీమతి జానకి దేవి , వీర బ్రహ్మం , ఎస్పీ హర్షవర్ధన్ రాజు , మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ వినాయక వైన్స్ వినూత్న ఆఫర్

## లక్కు కోసం లిక్కర్



**కాకినాడ :** కాకినాడలోని వినాయక వైన్స్ నిర్వాహకులు వినూత్న ఆఫర్ ప్రకటించారు. మందు తాగండి .. థాయ్లాండ్ వెళ్లండి అంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. తమ దుకాణంలో అన్నిరకాల బ్రాండ్లు దొరుకుతాయని.. మద్యం కొన్న వారికి టోకెన్లు ఇస్తామని ప్రకటించారు. కావాల్సిన బ్రాండ్‌ను తాగడమే కాదు.. ఫ్రీగా థాయ్లాండ్ వెళ్లే అదృష్టాన్ని పరీక్షించుకోండి అంటూ ఆఫర్ ఇచ్చారు.మందుబాబులు తమ షాపులో లిక్కర్ కొంటే.. టోకెన్ ఇస్తామని.. వాటిని లాటరీ తీస్తామని చెబుతున్నారు. లాటరీలో పేర్లు ఉన్నవారికి కారు, బైక్, సెల్ఫోన్ వంటి గిఫ్టను కూడా ఇస్తామని ప్రకటించారు. లాటరీలో మొదటి బహుమతిగా.. థాయ్లాండ్ వెళ్లొచ్చు అంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఆ ఆఫర్ ఇప్పుడు ఏపీలోనే కాదు.. దేశవ్యాప్తంగా వైరల్ అవుతోంది. ఈ ప్రకటన చూసిన మందుబాబులు.. కిక్కు కోసం కాకున్నా.. లక్కు కోసం లిక్కర్ ఎక్కిస్తున్నారు.ఇప్పుడే కాదు.. గతంలోనూ వైన్స్ నిర్వాహకులు వివిధ ఆఫర్లు ప్రకటించారు. ఇటీవల అన్నమయ్య జిల్లా, రాజంపేట ప్రాంతాల్లో మద్యం దుకాణాల ముందు ఆఫర్ల బ్యానర్లు దర్శనమిచ్చాయి. 'ఈ షాపులో క్వాటర్ కొంటే.. మందు తోపాటు ఓ గుడ్డు, ఓ గ్లాసు, ఓ వాటర్ ప్యాకెట్ ఫ్రీ' అని బ్యానర్లు పెట్టారు. లిక్కర్ సేల్స్ పెంచుకోవడానికి వైన్ షాపుల నిర్వాహకులు ఈ ప్లాన్ వేశారు. ఈ ఆఫర్ ప్రకటించిన తర్వాత ఆయా షాపుల్లో లిక్కర్ సేల్స్ పెరిగాయని అంటున్నారు.ఏపీలో చాలాచోట్ల మద్యం షాపులకు టెండర్లు వేసిన వారు బయట నుంచి అప్పుతెచ్చి పెట్టుబడి పెట్టారు. తక్కువ వడ్డీకి తీసుకొచ్చినా.. లక్షలకు రెండు రూపాయలు ఉంటుంది. తక్కువలో తక్కువ రూ.20 లక్షల వరకు అప్పులు చేసిన షాపులు పెట్టిన వారు ఎందరో ఉన్నారు. ఆ అప్పునకు నెలకు రూ.40 వేలు వడ్డీ అవుతుంది. ఆ వడ్డీ, సిబ్బంది జీతాలు, షాపు నిర్వహణ ఖర్చులు.. అన్నీ కలిపి నెలకు లక్ష రూపాయలకు వరకు అవుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు.ఆ ఖర్చులన్నీ పోనూ లాభాలు రావాలంటే అమ్మకాలు భారీగా ఉండాలి. ఏదో ఆశించి టెండర్లు వేశామని.. కానీ అనుకున్న స్థాయిలో అమ్మకాలు లేవని వ్యాపారులు వాపోతున్నారు. అందుకే లాభాలు రాకపోయిన పర్వాలేదు.. కనీసం పెట్టిన పెట్టుబడి వచ్చినా చాలని ఇలాంటి ఆఫర్లు ఇస్తున్నట్టు మద్యం దుకాణాల నిర్వాహకులు చెబుతున్నారు.



## రథోత్సవంలో మెడలో బంగారు గొలుసు చోరీ

### గొలుసు విలువ సుమారు రూ.3 లక్షలు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 4)
రథసప్తమి సందర్భంగా పట్టణంలో మంగళవారం రాత్రి జరిగిన వెండి రథోత్సవంలో దొంగలు చేతివాటం ప్రదర్శించారు. ఎస్టేట్ కు చెందిన పాపిశెట్టి రమాదేవి తన బంధువులతో కలిసి స్వామివారి రథోత్సవాన్ని తిలకించేందుకు మెయిన్ బజార్‌కు వచ్చింది. రథోత్సవం అనంతరం జనంలో నుంచి బయటికి వచ్చి చూసుకోగా తన మెడలో ఉన్న మూడున్నర తులాల బంగారు గొలుసు కనిపించకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తులు తీసుకెళ్ళారని ఆమె గుర్తించింది. పోయిన గొలుసు విలువ సుమారు మూడు లక్షల రూపాయల మేర ఉంటుందని రమాదేవి ఆవేదనతో తెలిపారు. భర్త నాయుడుతో కలిసి ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది.

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# జై చెన్నకేశవ వైభవోపేతంగా రథోత్సవం

## జై చెన్నకేశవ నినాదాలతో దద్దరిల్లిన మార్కాపురం పట్టణం





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 4)
మార్కాపురం లోని శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో రథ సప్తమి ఉత్సవాలు ఆసాంతం కన్నుల పండువగా, వైభవోపేతంగా జరిగింది. ఉదయం సూర్య ప్రభ వాహనం మొదలుకొని, శేష వాహనం, గరుడ వాహనం, హన్మంతుని వాహనం, కల్ప వృక్ష వాహనం, వెండి రథం, చంద్రప్రభ వాహనం పై శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారు మాడ వీధుల్లో విహరించారు. సాయత్రం 7 గంటలకు ప్రారంభమైన వెండి రథోత్సవం అంత్యంత వైభవంగా సాగింది. మాడ వీధుల్లో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామిని దర్శించుకునేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి రథసప్త వేడుకల్లో దగ్గరుండి అన్నింటిని పర్యవేక్షించి అన్ని వాహన సేవల్లో పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ రథసప్తమి వేడుకల్లో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. ఈ సందర్భంగా మార్కాపురం పట్టణం జై చెన్నకేశవ నినాదాలతో దద్దరిల్లింది. స్వామివారి సేవలలో ప్రజలు మునుపెన్నడూ లేని విధంగా వేలాదిమందిగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.



4



## విద్యార్థినీ, విద్యార్థులకు ఆల్ ఇన్ ఒన్ స్టడీ మెటీరియల్ పంపిణీ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 4)
యస్.సి, యస్.టి, బిసి సంక్షేమ వసతి గృహాల్లో చదువుకుంటున్న 2006 మంది పదో తరగతి విద్యార్థిని, విద్యార్థులకు అల్‌ఇన్‌వన్ స్టడీ మెటీరియల్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మలు పంపిణీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా మాట్లాడుచూ జిల్లాలోని వసతి గృహములలో చదువుకొనుచున్న విధ్యార్ధిని విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో నూటికి నూరు శాతం సాదించే విధంగా ప్రతి యొక్క వసతి గృహ సంక్షేమాధికారి, సహాయ సంక్షేమాధికారులు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం సి, డి గ్రేడ్‌లలో ఉన్న ప్రతి విద్యార్థి ఎ, బి గ్రేడ్ సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం ఎస్సీ, ఎస్టీ, బిసి వసతి గృహాలలో చదువుకొనుచున్న 2006 మంది పదవ తరగతి విధ్యార్ధినీ, విద్యార్థులందరు 2024-25 పదవ తరగతి పరీక్షలు తప్పని సరిగా హాజరు కావాలని, ఏ ఒక్క విద్యార్థిని, విద్యార్థి కుడా డ్రాప్ అవుట్ కాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా అందరు 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి, తదుపరి పై చదువుల కొరకు కాలేజీలలో చేరే విధంగా చర్యలు తీసుకొని, సంబంధిత వసతి గృహ సంక్షేమాధికారులు వాటి వివరాలను సేకరించి సాంఘిక, సంక్షేమ శాఖ కార్యాలయానికి సమర్పించాలని తెలిపారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకయమ్మ మాట్లాడుతూ వసతి గృహాలలో చదువుకుంటున్న విధ్యార్ధిని, విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో నూటికి నూరు శాతం సాధించి ప్రకాశం జిల్లాను 2024-25 పదవ తరగతి పరీక్షలలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాంఘీక, సంక్షేమ శాఖ డిప్యూటీ డైరక్టర్ ఎన్ లక్ష్మా నాయక్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారిత (తరువాయి 4లో...)

## రాష్టాభివృద్ధి జరగాలంటే పెద్దల సభలో కూటమి అభ్యర్థులుండాలి

**శాసనసభకు రాని వైసీపీ నేతల వల్ల రాష్ట్రానికి నష్టం**
**టీడీపీ హయాంలో 70 శాతం పూర్తయిన పోలవరాన్ని నాశనం చేశారు**
**ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా చేశారు**
**ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థులను గెలిపించాలి**
**ఇటుక ఇటుక పేర్చి ఆంధ్రప్రదేశ్ ను పునర్నిమిస్తున్నాం**
**విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్**




(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఫిబ్రవరి 4)
ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పూర్తి స్థాయిలో జరగాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించాలని పశ్చిమ గోదావరి జిల్లా ఇన్చార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విజయాన్ని కాంక్షిస్తూ భీమవరంలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కూటమి నేతలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి రాజశేఖర్ విజయానికి క్షేత్ర స్థాయిలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో పూర్తి స్థాయి అభివృద్ధి జరగాలన్నా, ఆంధ్రప్రదేశ్ కు పూర్వ వైభవం రావాలన్నా ఎమ్మెల్సీ (తరువాయి 4లో...)

## పుల్లలచెరువులో సబ్ కలెక్టర్ పర్యటన

### తహసిల్దార్, సచివాలయం సిబ్బంది పని తీరు పై ఆగ్రహం వ్యక్తం చేసిన సబ్ కలెక్టర్

### విధులకు దుమ్మాకొట్టిన సచివాలయం 2 సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ





(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఫిబ్రవరి 4)
మండల తహసీల్దార్ కార్యాలయాన్ని మర్కాపురం సబ్ కలెక్టర్ త్రివినాగ్ తనిఖీ చేశారు. ఒంగోలు నుండి హైద్రాబాద్ వెళ్ళే నేషనల్ హైవే ఇటివలే వివాదంలో ఉన్న విషయం అందరికీ తెలిసిందే, అయిన సుప్రీమ్ కోర్టు నేషనల్ హైవే పనులకు అనుమతి ఇచ్చినా నేపథ్యంలో మరల చిన్న వివాదం చెలరేగింది. ఆ విషయం పై జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు మార్కపురం సబ్ కలెక్టర్ నరాజాముల తండా గ్రామ రికార్డులను సరిగ్గా ఉన్నాయా లేవా అని పాత అండగల్, పాత 1బీ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని ప్రతి గదిలోని రికార్టులను క్షుణ్ణంగా పరిశీలించారు. మండల కేంద్రములో మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ మంగళవారం పర్యటనలో భాగంగా పుల్లలచెరువు మండల కేంద్రంలోని 919 సర్వెనెంబర్ గల 7 ఎకరాల 42 సెంట్ల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని కొందరు మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో పిర్యాదు చేశారని దానిలో భాగంగానే మంగళవారం ఆ స్థలాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ తక్షణమే స్పందించారు. 919 సర్వే నెంబర్ కు సంబంధించిన రికార్డులను సబ్ కలెక్టర్ తన వద్దకు తీసుకురావాలని రెవిన్యూ సిబ్బందికి తెలియజేశాడు. ఇన్చార్జి తహశిల్దార్, డిప్యూటీ తహశిల్దార్ సెలవులలో ఉండడంతో తహశిల్దార్ కార్యాలయంలో సమయానికి ఉద్యోగులు ఎవరు లేకపోవడంతో రెవిన్యూ సిబ్బందిపై మండిపడ్డారు. దీంతో వారిని రికార్డులు తీసుకొని ఒంగోలుకు రావాలని సబ్ కలెక్టర్ ఆదేశించి వెళ్లారు.

**సిబ్బంది రాక ఖాళీగా ఉన్న సచివాలయం-2 :** పుల్లలచెరువు తహశీల్దార్ కార్యాలయానికి వచ్చిన మార్కాపురం సబ్ కలెక్టర్ త్రివినాగ్ ఆకస్మికంగా పుల్లలచెరువు 2 సచివాలయాన్ని తనిఖీ చేశారు. సబ్ కలెక్టర్ తనిఖీ చేసిన (తరువాయి 4లో...)





# జై చెన్నకేశవ
# వైభవోపేతంగా రథోత్సవం















## అంగరంగ వైభవంగా రథసప్తమి వేడుకలు

### పట్టణ పురవీధులలో సూర్య భగవాన్ వాహనం పై ఊరేగిన శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 4)
పొదిలి పట్టణంలోని శ్రావణి ఎస్టేట్లో శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో తెల్లవారుజాము నుంచి రథసప్తమి సందర్భంగా స్వామివారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు అందుకున్న అనంతరం సూర్య భగవాన్ వాహనం పై ప్రత్యేకంగా స్వామి వారిని అలంకరించి ఊరేగించారు. సూర్య భగవాన్ వాహనానికి దాతలు మేడ సుబ్రహ్మణ్యం, పద్మావతి వారి కుటుంబ సభ్యులను శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం గౌరవ అధ్యక్షుడు వెలిశెట్టి శ్రావణి వెంకటేశ్వర్లు శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం తిరిగి శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం గౌరవ అధ్యక్షులైన శ్రావణి వెంకటేశ్వర్లును సత్కరించారు. తదుపరి పట్టణంలో ఊరేగింపు స్వామి వారిని ఊరేగించారు.

## ఎమ్మార్పీఎస్ గోడపత్రిక ఆవిష్కరించిన టిడిపి ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు




(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఫిబ్రవరి 4)
ఎస్సీ వర్గీకరణ చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 7న హైదరాబాద్‌లో చేపట్టనున్న వేల గొంతులు లక్ష డప్పులు మహ ప్రదర్శన గోడ పత్రికను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఏరిక్షన్ బాబు ఆయన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ సీనియర్ నాయకులు మంద భాస్కర్, చేదురి వెంకటేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి వినయ్, మండల అధ్యక్షుడు దాసు, చేదురి రవి, ముండ్ల సురేష్,చేదురి కిషోర్, విలియం కేరి, తదితరులు పాల్గొన్నారు.

## పెంచలకోన లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న దారపనేని, బైరెడ్డి



(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 4)
కనిగిరి నియోజకవర్గం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి మంగళవారం, శ్రీ సూర్య జయంతి రథసప్తమి సందర్భాన్ని పురస్కరించుకొని నెల్లూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన పెంచలకోన లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. దేవస్థానం ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దారపనేని, బైరెడ్డి మాట్లాడుతూ హిందూ సాంప్రదాయ పండుగలకు, పర్వదినాలకు విశిష్టమైన ప్రాముఖ్యత ఉందని మాఘమాసం శుక్లపక్షం సప్తమి తిథి రోజున లోకానికి వెలుగును ప్రసాదించే సూర్య భగవానుడు జన్మించాడని మన శాస్త్రాలు చెబుతున్నాయని, సూర్యుడు రథాన్ని ఎక్కి తన దిశ నిర్దేశాన్ని మార్చుకున్న రోజు రథసప్తమి అని, సూర్య భగవానుడికి అర్ఘ్యం సమర్పించడం వలన పాపాలు విముక్త మవుతాయని, అనారోగ్యాలు తొలగిపోయి, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని ప్రజలకు అపారమైన నమ్మకమని దారపనేని, బైరెడ్డి పేర్కొన్నారు. టి ఎన్ ఎస్ వి ప్రకాశం జిల్లా మాజీ కార్యదర్శి పోకనాయుడు బాబు, దారపనేని రాజేంద్రప్రసాద్, నరసింహనాయుడు, యర సింగ్ రాయుడు స్వామివారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## పొగాకు క్యూరింగ్ పరిశీలన

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 4)
మండలంలో ముప్పాళ్ళ మరియు సింగరబోట్ల పాలెం గ్రామాలలో మంగళవారం పొగాకు బోర్డు సెక్యూరిటీ దీవి వేణుగోపాల్ ,తేలిక నేలలు ప్రాంతీయ అధికారి ఎం లక్ష్మణ్, ఒకటవ పొగాకు బోర్డు వేలం నిర్వహణ అధికారి ఎం కిరణ్ లు పొగాకు క్యూరింగ్ పరిశీలించి పొగాకు రైతులకు అవగాహన చర్యలు, మెలుకువలు గురించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డ్ సిబ్బంది, గ్రామాల్లో రైతుల పాల్గొన్నారు.



## పుల్లలచెరువులో సబ్ కలెక్టర్ పర్యటన

సమయంలో సచివాలయంలో సిబ్బంది కనీసం ఒక్కరు కూడా లేక సచివాలయం మొత్తం ఖాళీ కుర్చీలు కనిపించడంతో సబ్ కలెక్టర్ ఒక్కసారిగా ఆగ్రహనికి గురయ్యాడు. వెంటనే సచివాలయం సిబ్బంది మొత్తానికి షోకాజ్ నోటీసు ఇవ్వాలని అధికారులకు సూచించారు. సచివాలయం సిబ్బంది పనితీరుపై పుల్లలచెరువు ఎంపీడీవో వసంతరావు నాయక్ ఫోన్ చేసి తెలుసుకున్నారు. వెంటనే సచివాలయం సిబ్బంది మొత్తాన్ని వీడియో కాన్ఫరెన్స్ రావాలని ఎంపీడీవోకి తెలిపారు. అలాగే సచివాలయం రికార్డును, రోజువారి హాజర్ రిజిస్టర్‌ను సబ్ కలెక్టర్ పరిశీలించారు. ఆయన వెంట వీఆర్వో కోటేశ్వరరావు ఉన్నారు.

## విద్యార్థినీ, విద్యార్థులకు ఆల్ ఇన్ ఒన్ స్టడీ మెటీరియల్ పంపిణీ

అధికారి యం అంజలా, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్ కుమార్, హౌసింగ్ పీడీ శ్రీనివాస్, సాంఘిక, సంక్షేమశాఖ సహాయ అధికారి టి లింగయ్య, డి అంకబాబు, యం అరుణ, కె శ్రీ లత, డి దుర్గ లక్ష్మీ, టి ధన లక్ష్మీ, వెంకట్రావు, పాల్గొన్నారు.





## రాష్ట్రాభివృద్ధి జరగాలంటే పెద్దల సభలో కూటమి అభ్యర్థులుండాలి



ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించాలన్నారు. ఏడు నెలల క్రితం జరిగిన సాధారణ ఎన్నికల్లో ఎంత ఉత్సాహంగా ప్రజలు ఓటు హక్కు వినియోగించుకున్నారో, అదే విధంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై చర్చించే శాసన సభకు రాకుండా, వైసీపీ నేతల రాకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. స్థానిక నేతలందరూ ఈ ఎన్నికలను బాధ్యతగా తీసుకుని, సమన్వయంతో కూటమి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

**పోలవరాన్ని ఉద్దేశ పూర్వకంగానే ఆపేశారు.. :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందే ప్రతి అవకాశాన్ని జగన్మోహన్ రెడ్డి కాలరాశాడని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. 2014 నుంచి 2019 వరకు ఐదేళ్ల టీడీపీ పాలనలో పోలవరం ప్రాజెక్ట్ 70 శాతం పూర్తి అయ్యిందన్నారు. తరువాత అధికారం చేపట్టిన జగన్మోహన్ రెడ్డి ఉద్దేశ పూర్వకంగానే పోలవరం నిర్మాణాన్ని జాప్యం చేసి వికృతానందం పొందారన్నారు. పోలవరం పూర్తయితే వెయ్యి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తితో పాటు లక్షలాది ఎకరాలకు సాగునీరు అందేదని వివరించారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన ఘనత కూడా వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. అన్ని వ్యవస్థలనూ జగన్ సర్వ నాశనం చేశాడని మండిపడ్డారు. గత ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో రాష్ట్రానికి తీవ్ర నష్టం చేసిన వైసీపీ నేతలు... ఇప్పుడు సామాజిక, మీడియా మాధ్యమాల సాక్షిగా తప్పుడు ప్రచారాలకు తెగబడ్డారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వ ఏడు నెలల అభివృద్ధిపై జగన్మోహన్ రెడ్డి చేస్తున్న విష ప్రచారాన్ని ప్రజలెవరూ నమ్మవద్దని హితవు పలికారు. దీనిని తిప్పి కొట్టాలని పార్టీ నేతలకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారని... కూటమి ప్రభుత్వం ఇప్పుడు ఇటుక ఇటుక పేర్చి మరలా ఆంధ్రప్రదేశ్ ను పునర్నిమిస్తుందని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు.

**పెన్షన్ల పెంపు నుంచి ఉచిత గ్యాస్ వరకు... :** ఏడు నెలల కాలంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వివరించారు. సంక్షేమ పెన్షన్ల పెంపుతో పాటు మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లు, అన్నార్తులకు అన్నాక్యాంటీన్లు ద్వారా నాణ్యమైన భోజనం, వందల కోట్ల రూపాయిలతో రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లకు మరమత్తులు వంటివి ఎన్నో చేశామని చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం... ఒక్కో హామీని నెరవేరుస్తున్నామని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసిన వెంటనే మెగా డిఎస్సీ నిర్వహించి వచ్చే విద్యా సంవత్సరానికి ఉపాధ్యాయులను అందుబాటులోకి తీసుకు వచ్చి విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్ పథకాన్నీ త్వరలోనే ప్రారంభిస్తామని మంత్రి చెప్పారు.

గత ఐదేళ్లలో వైసీపీ చేసిన పాపాలకు ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా.. సంక్షేమ పాలనను కొనసాగిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలందరూ గమనించాలని మంత్రి గొట్టిపాటి విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో జగన్మోహన్ రెడ్డి అండ్ బ్యాచ్ చేస్తున్నవిష ప్రచారాలను, అసత్యాలను కూటమి కుటుంబ సభ్యులతో పాటు ప్రజలూ తిప్పి కొట్టాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థికి ఓటు వేయడం ద్వారా వైసీపీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. త్వరలో జరగబోయే మూడు ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులందరూ గెలిచే విధంగా సమిష్టిగా కృషి చేయాలని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల ప్రజా ప్రతినిధులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

## ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలి

### రథసప్తమి సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

### స్వామి వారికి ప్రత్యేక పూజల నిర్వహణ

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 4)
పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవాలయంలో మంగళవారం ఉదయం జిల్లా ఎస్పీ ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జరుగుతున్న మహోత్సవంలో భాగంగా రథసప్తమి సందర్భంగా అక్కడి భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ స్వయంగా పర్యవేక్షించారు. ఆలయ పరిసరాలు, ప్రవేశ మార్గాలు, రథసప్తమి వద్ద భద్రతా, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. దేవాలయం, రథం వద్ద భద్రత ఏర్పాట్లను పోలీస్ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులతో సమీక్షించి పలు సూచనలు చేశారు. దర్శనానికి విచ్చేసే భక్తులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయం వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. జిల్లా ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పీ నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, మార్కాపురం సిఐ సుబ్బారావు, మార్కాపురం టౌన్ ఎస్ఐ సైదుబాబు, రూరల్ ఎస్ఐ అంకమరావు, ఎస్ఐ డాక్టర్ రాజమోహన్‌రావు, ట్రాఫిక్ ఎస్ఐ అహరోను, సిబ్బంది ఉన్నారు.











# సీఎం సహాయనిధి అందజేసిన ఎమ్మెల్యే విజయకుమార్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 4)

ఒంగోలులోని మంగమూరు రోడ్డు మర్రిచెట్టు దగ్గర గల సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం పలువురికి సిఎం సహాయనిధి చెక్కులు సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్‌కుమార్ పంపిణీ చేశారు. సంతనూతలపాడు మండలం గుమ్మళంపాడు గ్రామానికి చెందిన బొడ్డపాటి శేసమ్మకి రూ.1,05,343లు, మైనంపాడు గ్రామానికి చెందిన వలేటి రామాంజనేయులు రూ.35,276లు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) చెక్కును అందజేశారు.

# రీడింగ్ రూమ్ ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం పంపిణీ

## ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కందుల






(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 4)

ఎస్.సి.వి.కె నిలయం, రీడింగ్ రూమ్ వెల్ఫేర్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం రీడింగ్ రూమ్ ఆవరణలో రథసప్తమి పండగ సందర్భంగా వచ్చిన భక్తులకు అల్పహారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రీడింగ్ రూమ్ అధ్యక్షులు డాక్టర్ ఐ బాల సుబ్బారావు, సెక్రటరీ గుంటక సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు శాసనాల వీరబ్రహ్మాం, కోశాధికారి ప్రగాళ్లపాటి మల్లికార్జునరావు, జాయింట్ సెక్రటరీ మసాని మోహన్‌రెడ్డి, గుంటక వెంకటరెడ్డి, ఆర్‌కెజి నారసింహం, వెన్న వెంకటరెడ్డి, మద్దాల లక్ష్మి, వెంకట నాగకృష్ణారావు, యక్కలి రమేష్, పఠాన్ హుస్సేన్ ఖాన్, మొగుళ్లరి మల్లికార్జునరావు, రెడ్డి సంఘం అధ్యక్షులు గుంటక సుబ్బారెడ్డి, సూరే వెంకటేశ్వర్లు, రామడుగు శ్రీనివాస మూర్తి, కుందూరు వెంకటేశ్వరరెడ్డి, తాళ్లపల్లి ఆదినారాయణ, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి సత్యనారాయణ, ఇతర సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని శాలువాతో సన్మానించిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 4)

యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, సర్పంచ్ అరుణాభాయ్, గంజివారిపల్లి సర్పంచ్ దుగ్గెంపుడి సుబ్బారెడ్డి, చాపలమడుగు సర్పంచ్ సత్తిరెడ్డి, నాయుడుపాలెం సర్పంచ్ ఆవుల కోటిరెడ్డి, మురారిపల్లి సర్పంచ్ ముసలారెడ్డి, త్రిపురాంతకం మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 4)

మండల కేంద్రమైన ఉలవపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి హరీష్ ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరీష్ మాట్లాడుతూ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4న నిర్వహించడం జరుగుతుంది. క్యాన్సర్ గురించి ప్రజల్లో అవగాహన పెంచడం ఈ వ్యాధితో పోరాటానికి ప్రపంచవ్యాప్తంగా ప్రయత్నాన్ని బలోపేతం చేయడం ఈ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం యొక్క ముఖ్య ఉద్దేశం. నేడు ప్రపంచవ్యాప్తంగా మరణాలకు ప్రధాన కారణాల్లో క్యాన్సర్ ఒకటి. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం ఈ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించడమే కాదు దాని నివారణ చికిత్సపై ప్రజలకు తెలిసేలా చేయడం. క్యాన్సర్ లో అనేక రకాలు ఉన్నాయి ప్రజల్లో క్యాన్సర్ లక్షణాలపై ఎలాంటి అవగాహన లేదు ప్రతి ఏడాది క్యాన్సర్‌తో కోటి మంది మరణిస్తున్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. మనదేశంలో ఏటా సుమారు పథకం 11 లక్షలకు పైగా క్యాన్సర్ బారిన పడుతున్నారని తెలియజేశారు. క్యాన్సర్లు అనే రకాలు ఉన్నాయని ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, ఊపిరి తిత్తుల క్యాన్సర్, బ్లడ్ క్యాన్సర్లు అధికంగా ఉన్నాయని ఆయన తెలియజేశారు ట్రాన్స్ రావడానికి ముఖ్య కారణం వయస్సు పెరగడం, జన్యుపరమైన కారణాలు, రోగనిరోధక వ్యవస్థ సరిగ్గా పని చేయకపోవడం, మద్యపానం ధూమపానం చెడు ఆహారపు అలవాట్లు కారణమని ఆయన తెలియజేశారు. గైనకాలజిస్ట్ డాక్టర్: రవీంద్రనాథ్ ఠాగూర్ మాట్లాడుతూ స్త్రీలలో తరచుగా ఎక్కువగా వచ్చేటువంటి గర్భాశయ ద్వారానికి సంబంధించిన క్యాన్సర్లు మీద పేషెంట్లకు అవగాహన కల్పించడం జరిగింది. చాలామంది లోపల ఏం జరుగుతుంది బయట ఏం జరుగుతుంది వారి గురించి వారికే తెలియదు. ముఖ్యంగా స్త్రీలకు వయస్సును బట్టి మార్పులు వస్తుంటాయి. ఏ వయసులో ఏ మార్పులు వస్తాయో అవగాహన ఉండదు. వయసును బట్టి వచ్చే మార్పులకు అనుగుణంగా కొన్ని జబ్బులు వస్తుంటాయి. ఉదాహరణకు ఒక స్త్రీ అశుభ్రంగా ఉండి అంటే ప్రతిరోజు స్నానం చేయకుండా మాసిన బట్టలు వేసుకుంటూ సంసారంలో ఉండి సంసారం తర్వాత శుభ్రం చేసుకోకుండా ఉంటే క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. అదే ప్రకారం భర్త కూడా జననేంద్రియాలు వాటి శుభ్రత రోజు చేసుకోవాలి మగవాళ్లు శుభ్రం చేసుకోకపోయినా ఆడవాళ్లకు క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి హరీష్, డాక్టర్ రవీంద్రనాథ్ ఠాగూర్, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ హర్ష, డాక్టర్ అప్సన్ బేగం, నర్సింగ్ సిబ్బంది, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.











# ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు

## ఎస్సీ రిజర్వేషన్లు ఏ, బి, సిలుగా వర్గీకరించడంపై హర్షం

## మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము సుజన్ మాదిగ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 4)

మాదిగ, మాదిగ ఉపకులాల చిరకాల కోరిక అయిన, ఎస్సీ రిజర్వేషన్లను తెలంగాణ ప్రభుత్వం ఏ, బి, సి లుగా, వర్గీకరించటం పట్ల అభినందనలు తెలియజేస్తున్నామని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ తెలియజేశారు. మంగళవారం ఒంగోలులోని ఎం.ఎస్.పి.ఎస్. కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరియు మంత్రివర్గం ఆమోదం తెలుపుతూ, 30 ఏళ్లుగా ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించాలని పోరాటం చేస్తున్నామని, దాని అంతిమ ఫలితం సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ వర్గీకరణలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకోవచ్చని తెలియచెప్పిన విధంగానే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే మొట్టమొదటిగా రాష్ట్రంలో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసి, ఎస్సీ లోని 59 కులాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని, ఆ నివేదికను ప్రభుత్వానికి అందించడం జరిగిందన్నారు. దీనిని రాష్ట్ర మంత్రివర్గంలో ఆమోదించుకొని, అసెంబ్లీలో బిల్లు పెట్టి ఏ, బి, సి లుగా వర్గీకరించటం చారిత్రాత్మక అంశమని పరిగణించారు. దీని ద్వారా రిజర్వేషన్లను పొందని ఎస్సీలోని ఉపకులాల అందరికీ మేలులు జరుగుతాయన్నారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు సబ్బండ కులాల సంపూర్ణ మద్దతు ఉందని, సామాజిక న్యాయం సూత్రఆధారంగా మొదలైన, ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించాలని 30 ఏళ్లుగా చేస్తున్న పోరాటం, ఫలించడం ద్వారా మాదిగ, మాదిగ ఉపకులాల జాతి ప్రజలకు విద్య, ఉద్యోగాలతోపాటుగా, సంక్షేమ రంగాలలో, వారి వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను పొందుతారని, దీనిద్వారా సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఆయా కులాలు ఉన్నత స్థితికి రావడానికి దోహదపడతాయన్నారు. రిజర్వేషన్లను ఏకపక్షంగా అనుభవించిన ఒక కులం తప్ప, మిగిలిన కులాల అందరికీ మేలులు జరగడంతో పాటుగా, సమాజంలో అసమానతలకు గురవుతున్న అట్టడుగు కులాలకు ఈ వర్గీకరణ ద్వారా మేలులు జరుగుతాయని ఆయన తెలియజేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ మాదిగ సంక్షేమ పోరాట సమితి తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని, ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఒంగోలులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎస్ పి ఎస్ నాయకులు త్యాగరాజు మాదిగ , జయరాజు మాదిగ, బాలాజీ మాదిగ, సురేష్ మాదిగ, యేసోబు మాదిగ, శేఖర్ మాదిగ, సుధాకర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ పై ఉన్న ప్రేమ

## ఎస్సీ, ఎస్టీ సబ్సిడీ రుణాల మీద లేని చంద్రబాబు

## బీసీ రుణాలకు ఆన్లైన్ విడుదల చేసినట్టే

## ఎస్సీ, ఎస్టీలకు కూడా ఆన్‌లైన్ ప్రారంభించాలి

## నీలం నాగేంద్ర డిమాండ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 4)

ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ పై చంద్రబాబుకు ఉన్న ప్రేమ ఎస్సీ, ఎస్టీ సబ్సిడీ రుణాల మంజూరు పై లేదని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రం లేదని ఎద్దేవా చేశాడు మంగళవారం అద్దంకి అంబేద్కర్ భవన్ లో స్థానిక విలేకరులతో నీలం నాగేంద్రం మాట్లాడారు. తెలంగాణతో పోటీపడుతూ చంద్రబాబు ఎస్సీ ,ఎస్టీ వర్గీకరణకై ఉవ్విళ్లు ఊరుతూ ఎస్సీ ,ఎస్టీ సబ్సిడీ రుణాలకు మాత్రం నిధులు విడుదల చేయలేదన్నారు. అమరావతి పోలవరం ప్రాజెక్టుకు ప్రపంచ బ్యాంకు నిధులు తెచ్చుకుంటున్న చంద్రబాబు ఎస్సీ ఎస్టీలకు కేంద్రం నుంచి రావలసిన ఎన్ ఎస్ ఎఫ్ డి సి ఎఫ్, ఎన్ ఎస్ కె ఎఫ్ డి సి, ఎన్ ఎస్ ఎఫ్ డి సి నిధులకు ప్రయత్నం కూడా చేయలేదన్నారు. తిరుణాలకు ఎస్సీ ఎస్టీ బీసీ రుణాలకు నోటిఫికేషన్ ఇచ్చి కేవలం బిసి కార్పొరేషన్‌కు మాత్రమే నిధులు ఇచ్చారన్నారు ఆర్థిక అనిచవేతకు గురైన ఎస్సి, ఎస్టీలకు మాత్రం ఇచ్చి కూడా ఆన్లైన్ ఆపేయటం చంద్రబాబు ప్రభుత్వ ఎస్సీ ,ఎస్టీ సంక్షేమానికి నిదర్శనం అన్నారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలు అమలు చేయకుండా తాంబూలాలు ఇచ్చాము తన్నుకు చావండి అన్నట్లు వర్గీకరణపై కమిషన్ వేసి మాల మాదిగల మధ్య కయ్యం పెడుతున్నాడన్నారు. అధికారికంగా ప్రతి 10 సంవత్సరములకు ఒకసారి కుల గణనన చేయవలసిందన్నారు . కానీ కులగనన లెక్కలు లేకుండా వాలంటీర్లు సర్వే చేసిన జనాభా లెక్కల ప్రకారం వర్గీకరణ చేస్తామనటం చంద్రబాబు మాల మాదిగల మధ్య ముసలి ల మారిన చంద్రబాబు నైజానికి నిదర్శనమన్నారు. జగన్ ప్రభుత్వం నియమించిన వాలంటీర్ వ్యవస్థను రద్దు చేసిన చంద్రబాబు ఆ వాలంటీర్లు ఇచ్చిన ఎస్సీ, ఎస్టీ కులాల జనాభా లెక్కల ప్రకారం వర్గీకరణకు పూనుకోవటం అధికారికంగా చల్లదన్నారు. చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నట్టు ఎస్సీ ,ఎస్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ అని చెప్పి తాము అధికారంలోకి వచ్చి 7 నెలలైనా అమలు చేయడం లేదన్నారు. ఐదేళ్లగా జగన్ హయాంలో అమలకు నోచుకోని ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను చంద్రబాబు ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. ప్రభుత్వం దళితుల సంక్షేమానికి అభివృద్ధికి ఆమోదించిన కోనేరు రంగారావు జీవో లను అమలు చేయటానికి చంద్రబాబు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఆమోదించిన జస్టిస్ పున్నయ్య కమిషన్ జీవోలను కూడా సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో బూజు పట్టాయన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జరగవలసిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సమీక్ష సమావేశాలు కూడా సంవత్సరమునకు ఒకసారి కూడా జరగటం లేదన్నారు. దళిత సంక్షేమ చట్టాలకు అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా చంద్రబాబు మాల మాదిగల మధ్య తాను సృష్టించిన వర్గీకరణ అమలుకై మోడీ ప్రోత్సాహంతో మనవుల వ్యవహరిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో అద్దంకి నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షులు అంకం కిరణ్ కుమార్, పులిపాటి హేబెలు, బత్తుల రాజశేఖర్, కాకుమాను రవి, అంకమ్మరావు, తదితరులు ఉన్నారు.

# మంచి ఆశయాలు, మంచి లక్ష్యాలు

## - వ్య ప్రపంచాన్ని సృష్టించగలవు - ఏపి జనాపద అకాడమీ మాజీ అధ్యక్షులు హరికృష్ణ

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 4)

శ్రీ వీరిశెట్టి విద్యాసంస్థల విద్యార్థులు వీడ్కోలు సభ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సెక్రటరీ , కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు స్వాగత ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం మాజీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ జానపద అకాడమీ మాజీ అధ్యక్షులు, కళారత్న పొట్లూరి హరికృష్ణ ప్రసంగిస్తూ మంచి ఆశయాలు, మంచి లక్ష్యాలు, నవ్య ప్రపంచాన్ని సృష్టించగలవన్నారు. మంచి ఆశయం, మంచి లక్ష్యం, మంచి ఆదర్శం, మంచి సిద్ధాంతాల కోసం నిరంతరము శ్రమిస్తే విజయం సాధించవచ్చునన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన పొదిలి మండల తహసిల్దార్ ఎంవీ కృష్ణారెడ్డి ప్రసంగిస్తూ విద్యార్థులు శ్రమ కృషి లేకుండా విజయాన్ని ఆశించడం ఎడారిలో మంచినీళ్లు వెతకడం వంటిదని, కృషి - పట్టుదల - సాధనతో విజయాన్ని సాధించవచ్చునన్నారు. బిట్స్- బెల్లంకొండ విద్యాసంస్థలు అధినేతలు డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, బెల్లంకొండ విజయలక్ష్మి ప్రసంగిస్తూ...మొగ్గ ఏ విధంగా పుష్పంగా వికసించి తన పరిమళాన్ని వెదజల్లుతుందో అదే విధంగా విద్యార్థులు తమలో ఉన్న మంచి వ్యక్తిత్వం,పవిత్రత లాంటి సద్గుణాలను అభివ్యక్తీకరించు కోవాలన్నారు. ఇందుకు తల్లిదండ్రులు, అధ్యాపకులు తమ ముఖ్యపాత్ర పోషించాలన్నారు. పొదిలి మండల విద్యాశాఖ అధికారి మామిళ్ళ శ్రీనివాసరెడ్డి ప్రసంగిస్తూ...విద్యార్థులకు క్రమశిక్షణ ముఖ్యమని క్రమశిక్షణ లేని చదువు చుక్కాని లేని నావ వంటిదన్నారు. పొదిలి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ చీఫ్ మేనేజర్ సాహు ప్రసంగిస్తూ...విద్యార్థులు నైతిక విలువలు సంస్కారంతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్వీఎస్ కుమార్ రెడ్డి, డి.పద్మావతి, పి. కరీమున్ బీబీ తదితరులు ప్రసంగిస్తూ... విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి మార్కులతో విజయం సాధించి తల్లిదండ్రులకు విద్యాసంస్థలకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పొదిలి పట్టణ వైద్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ డాక్టర్ ఇమాంస, బిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ నారపుశెట్టి నాయుడు, తోట శ్రీనివాసులు,వీరిశెట్టి జూనియర్ కాలేజీ డైరెక్టర్ , ప్రిన్సిపాల్ కృష్ణంరాజు, నరసింహారావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను అలరించాయి. వీరిశెట్టి విద్యాసంస్థల సెక్రటరీ మద్దుల శ్రీనివాసులు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య, విశిష్ట అతిథులకు, మీడియా ప్రతినిధులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, ప్రాచార్యులకు, అధ్యాపకులకు ధన్యవాదములు తెలిపారు.






# మామిడి పంట పై రైతులకు శిక్షణ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 4)
మండల పరిధిలోని చాగోల్లు గ్రామంలో మంగళవారం రోజున జరిగిన రైతు శిక్షణా కార్యక్రమంలో భాగంగా కేవీకే సైంటిస్ట్ అండ్ హెడ్ ప్రసాద్ బాబు మాట్లాడుతూ ఉలవపాడు,గుడ్లూరు మండలాల్లో పండిస్తున్న మామిడికి ఆవశ్యకత గురించి ఇక్కడికి విచ్చేసిన జిల్లా అధికారులతో , రైతులకు వివరించారు. మరిన్ని పరిశోధనా పత్రాలను పంపించడానికి సిద్ధంగా ఉన్నారు. త్వరలో జియో ట్యాగ్ ఉలవపాడు బంగినపల్లి మామిడికి వచ్చే అవకాశం కోసం గట్టిగా కేవీకే సైంటిస్ట్ వారు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ అండ్ పిడి ఏపీఎంఐపి బి . శ్రీనివాసులు మాట్లాడుతూ డ్రిప్పు , స్ప్రింక్లర్ల గవర్నమెంట్ వారు అందించే రాయితీల గురించి సవివరంగా వివరించారు రైతులను మరిన్ని స్ప్రింక్లర్లకి అలాగే డ్రిప్పు వినియోగించుకోవాల్సిందిగా తెలియజేశారు. జిల్లా ఉద్యాన అధికారి ఎంవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ మామిడిలో పూత దశలో, పిందే దశలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు గురించి పెరియవరం సీనియర్ సైంటిస్ట్ శ్రీనివాసరెడ్డి వివరిస్తారని ,రైతులకు అందుబాటులో ఉన్న ఉద్యాన రాయితీల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి రైతులు పూత దశలో బూడిద తెగులు కనిపిస్తుందని కంపానియన్ మందు 1.5 ఎంఎల్, లీటర్ నీటికి పిచికారి చేయాలి చెప్పారు. తేనె మంచు పురుగు నివారణకు బుప్రో ఫెజిన్ 2ఎంఎల్, లీటర్ పిచికారి చేయమని సూచించారు. మామిడిపిందే (ఫిబ్రవరి 2వ - 3వ వారం నుండి) కట్టే సమయంలో ఆర్కా మాంగో స్పెషల్ 5జీ, లీటర్ నీటికి పిచికారి చేయాలి. గొంగళి పురుగుల నివారణకు ప్రోక్లైమ్ అనే మందును 0.5 ఎంఎల్, లీటర్ నీటికి పిచికారి చేయాలి అని వివరించారు. రైతులు మామిడి లో నల్ల తామర నివారణకు జిగురు అట్టలు (పసుపు, నీలం, తెలుపు రంగులు) వాడాలని సూచించారు. మండల ఉద్యాన అధికారి బి జ్యోతి పండు ఈగ నివారణకు ఫ్రూట్ కవర్స్‌ను రాయితీకి వినియోగించుకోవచ్చని ఈ పథకంని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌కె సిబ్బంది వెంకటరావు, మామిడి రైతులు పాల్గొన్నారు.



# క్యాన్సర్ వ్యాధి పై విద్యార్థులకు అవగాహన



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఫిబ్రవరి 4)
ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మంగళవారం సీఎస్‌పురంలోని బస్టాండ్ ఆవరణంలో విద్యార్థులకు క్యాన్సర్ పై గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పారా లీగల్ వాలంటీర్, ఆర్టిసి కండక్టర్ మంద్రు రమేష్ బాబు అవగాహన కల్పించారు. పొగాకు గుట్కా, అల్కహాల్ తీసుకోవడం వల్ల క్యాన్సర్ వస్తుందని అన్నారు. తల్లిదండ్రులకు ఇవి తీసుకోకుండా అవగాహన కలిగించాలని విద్యార్థులకు తెలిపారు.క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సాహించడమే ఈ దినోత్సవం ప్రాముఖ్యతని హెల్తీ లైఫ్,స్టైల్‌తో క్యాన్సర్ కేసులను నిరోధించవచ్చని అన్నారు.ప్రతి సంవత్సరం క్యాన్సర్ డేని ఒక్కో థీమ్‌తో చేస్తారని ఈ ఏడాది 'యునైటెడ్ బై యూనిక్' అనే థీమ్‌ని అంశం గా తీసుకోని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.ప్రమాద కారకాలను తగ్గించడం వల్ల 30 నుంచి 50 శాతం క్యాన్సర్‌లను నివారించవచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపిందన్నారు. బయట తినే ఫుడ్స్, సింథటిక్ కలర్స్, అన్‌హెల్తీ ఫుడ్ క్యాన్సర్ కారకాలను పెంచుతుంది , కాబట్టి తినే ఆహారంలో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్లతో నిండి ఆహారం ఉండేలా చూసుకోవాలని అన్నారు. రోజు పౌష్టికాహారం తీసుకుంటూ యోగ, మెడిటేషన్, వ్యాయామం చేయాలని సంపూర్ణ ఆరోగ్యం అనేది బంగారు బాల్యం కార్యక్రమంలో ఒకటని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# అలగాయపాలెంలో పొలం పిలుస్తుంది

## వ్యవసాయ అధికారిణి బి తిరుమల జ్యోతి






(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 4)
మండల పరిధిలోని అలగాయపాలెం గ్రామంలో మంగళవారం రోజున వ్యవసాయ అధికారిని బి.తిరుమల జ్యోతి ఆధ్వర్యంలో పొలం తెలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అక్కడ వేరుశనగ పైరులో రైతులు సూక్ష్మ ధాతు లోపం రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించడం జరిగింది. జింకు లోపం వచ్చినప్పుడు మొక్కలు గిరిస బారి పోతాయి 200 గ్రాముల జింక్ సల్ఫేట్ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. వేరుశనగ లో పొగాకు అద్దె పురుగు కనబడినప్పుడు వెంటనే నోవెల్ యు రాను 200 మిల్లీలీటర్లు ఒక ఎకరాకి పిచికారి చేయాలి ఉధృతి ఎక్కువగా ఉంటే కోరాజన్ 60 మిలీలు ఒక ఎకరాకి పిచ్చిగారి చేయాలి లద్ది పురుగు మూడు నాలుగు ఇన్స్టార్ లార్వా దశలో విషపు యెర్రలను తయారు చేయాలి. ఇందుకుగాను 5 కిలోల తవుడు 500 గ్రాములు బెల్లం 500 500 మిల్లీలు క్లోరోపైరిఫాస్ కలిపి చిన్న ఉండలుగా చేసి మొక్క మొదల్లో వేయాలి. మొక్కకు అడుగెత్తులో ఫెర్మం ట్రాక్స్ పెట్టుకున్నట్లయితే చిలక దశలో నే మనం పురుగులను అరికట్టవచ్చునని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఆర్ వంశీకృష్ణ మరియు అలగాయపాలెం గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సోలార్ షోరూమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, బి ఎన్ విజయ్ కుమార్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 4)
ఒంగోలులోని రాంనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎనర్జీ హార్వెస్ట్ సోలార్ షోరూంను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ప్రారంభించారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బీ ఎన్ విజయ్ కుమార్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాతతో కలిసి మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహిస్తోందని తెలిపారు. ప్రతి పేదవాడికి సోలార్ కనెక్షన్ ఇచ్చే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. జాతీయ రహదారుల్లో కూడా సోలార్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాకు సంబంధించి నాయుడుపాలెంలో సోలార్ సిస్టం అమలు చేసేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ సోలార్ సిస్టం ప్రకృతి మనకు ఇచ్చిన గిఫ్ట్ అన్నారు. బ్యాటరీలు సక్రమంగా మెయింటైన్ చేస్తే అవి 25 ఏళ్లకు పైగా పని చేస్తాయన్నారు. పొల్యూషన్ సమస్య కూడా ఉండదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా సోలార్ విధానాన్ని ఎంతో ప్రోత్సహిస్తుందన్నారు. ఎనర్జీ హార్వెస్ట్ సోలార్ షోరూమ్ ఓనర్ ప్రవీణ్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఇంటికి సోలార్ సిస్టం నిత్యావసరంగా మారిందన్నారు. తమకు రెండు తెలుగు రాష్ట్రాల్లో బ్రాంచ్‌లు ఉన్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.








# మూలపేట శ్రీ మూలస్థానేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి ఆనం









(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 4)
నెల్లూరు నగరంలోని మూలపేట శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారిని మంగళవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దర్శించుకున్నారు. రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం శివాలయానికి విచ్చేశారు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి వేద మంత్రోచ్ఛారణలతో పూర్ణకుంభ స్వాగతం పలికిన అర్చకులు, అధికారులు. మూలపేట శివాలయంలోని శ్రీ సూర్య భగవానుడిని దర్శించుకుని ప్రత్యేక అభిషేక పూజల్లో పాల్గొన్నారు.

## గోవిందరాజస్వామి ఆలయంలో రథసప్తమి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 4)
తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తిరుపతిలోని గోవిందరాజస్వామి దేవస్థానంలో రథసప్తమి సందర్భంగా జరుగుతున్న వాహన సేవల్లో ప్రకాశం రచయితల సంఘం అధ్యక్షులు, ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు ఏడు వాహనాల్లో అయిదు వాహన సేవలకు ప్రత్యక్ష వ్యాఖ్యానం చేశారు. హంస వాహన సేవ, హనుమత్ వాహన సేవ, శేషవాహన సేవ, ముత్యపు పందిరి వాహన సేవ, సర్వభూపాల వాహనసేవకు వ్యాఖ్యానాన్ని అందించారు. ఆయా వాహనాలు తిరుమల మాడవీధుల్లో ఊరేగితున్న సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు, వివిధ దేవతామూర్తులుగా అలంకరించుకొని స్వామి వారి వాహనం ముందు నడిచారు. దీంతోపాటు కోలాట బృందాలు, నృత్యకళాకారులు, గజాలు స్వామి వారి ముందు నడిచాయి. మేళతాళాలతో మాడవీధి సేవ అత్యంత నయనమనోహరంగా సాగింది. వేలాది మంది భక్తులు పాల్గొని స్వామి వారి వాహన సేవను దర్శించుకున్నారు.

# ప్రతి ఒక్కరు రహదారి భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలి

## ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 4)
జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు 2025లో భాగంగా మంగళవారం ఉప రవాణా కమిషనర్ వారి కార్యాలయము, వెంగముక్కపాలెం, ఒంగోలు నందు ఆర్ సుశీల ఉప రవాణా కమిషనర్ వారి ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఒంగోలు వారి సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్ కుమార్, నగర మేయర్ గంగాడ సుజాత సందర్శించారు. ఈ రక్తదాన శిబిరంలో పేస్, రేస్, క్విజ్ కాలేజీ విద్యార్థులు 61 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ రక్తదాన కార్యక్రమం కె సుధాకర్ ,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు వారి సహచరులతో పర్యవేక్షణలో జరిగింది. ఈ రక్తదాన కార్యక్రమంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రహదారి భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని, అలాగే రక్తదానం చేసిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ మెగా రక్తదాన శిబిరంలో మోటార్ వాహన తనిఖీ అధికారులు ఏ కిరణ్ ప్రభాకర్, కే రామచంద్రరావు, ఎల్ సురేంద్ర ప్రసాద్, సహాయ మోటారు వాహన తనిఖీ అధికారులు కే జయ ప్రకాష్, యు ధర్మేంద్ర, బి భాను ప్రకాష్, ఏవోలు డి సుధాకర్, ఎం శ్రీనివాసరావు, హోంగార్డులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించండి

## రాష్ట్ర మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 4)
విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కి మద్దతుగా ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయంలో పట్టభద్రుల ఎన్నికల గురించి కూటమి నాయకులుతో చర్చించారు. ఈ నెల 27వ తేదిన జరిగే ఎన్నికల్లో కూటమి నాయకుల ఐకమత్యంతో పనిచేసి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని విజయవాడ పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు, రాష్ట్ర మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఏపీ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ కొనకల్లా నారాయణ ,బిజెపి జిల్లా అధ్యక్షులు అట్లూరి శ్రీరామ్, జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు, రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ దుండి రాకేష్, ఇతర కూటమి సభ్యులు, బూత్ మెంబెర్స్, యూనిట్ ఇంచార్జులు పాల్గొన్నారు.

# ఓపెన్ చెస్ టోర్నమెంట్లకు సంబంధించి బ్రోచర్ ప్రారంభం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 4)
ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ చేతుల మీదుగా లేట్ రతన్ టాటా మెమోరియల్ ఓపెన్ చెస్ టోర్నమెంట్లకు సంబంధించి బ్రోచర్‌ని మంగళవారం ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు ప్రారంభించారు. ప్రకాశం జిల్లాలోని చెస్ ప్లేయర్స్ అందరూ ఈ నెల 9వ తేదీ ఆదివారం హైదరి క్లబ్‌లో జరగబోయే ఓపెన్ చెస్ టోర్నమెంట్ కి పాల్గొనవలసిందిగా కోరుతున్నట్లు ఆర్గనైజర్ కమిటీ కందుల కోటేశ్వరరావు, జెకె రాజు, కాపు సంఘం అధ్యక్షుడు కొక్కిరాల సంజీవరావు, దొడ్డ శేఖర్, పూసపాటి బుజ్జి, శీనులను సంప్రదించాలన్నారు. జెకె రాజు 8688740885, కందుల కోటి 7680865189, వై శ్రీకాంత్ 8125693272 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# 3677 మంది కాన్సర్ అనుమానితులుగా గుర్తింపు

## జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 4)

ప్రపంచ కాన్సర్ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా కాన్సర్ దినోత్సవ ర్యాలీని ప్రకాశం భవనం నుండి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రసుత్తం ప్రకాశం జిల్లాలో 764400 గృహములకు గాను 188854 గృహాలను సిబ్బంది ద్వారా గృహ సందర్శనములు నిర్వహించడమైందన్నారు. 18,47,773 జనాభాకి గాను 5,32,212 జనాభాను సందర్శించి కాన్సర్ పరీక్షలు నిరవహించడమైందన్నారు. మొత్తం 3,677 మందిని కాన్సర్ అనుమానితులుగా గుర్తించడమైనది. ఈ కార్యక్రము క్రింద ఇంటి వద్దనే 18 సంవత్సరములు దాటిన స్త్రీ పురుషులకు ఉచితముగా కాన్సర్ పరీక్షలు నిర్వహిస్తారు రొమ్ము కాన్సర్ ,నోటి కాన్సర్ ,గర్భాశయ కాన్సర్లకు సంబంధించిన పరీక్షలను చేస్తామన్నారు. వీటితో పాటు యాన్.సి.డి. 3.0 భాగంగా సమగ్ర ఆరోగ్య సర్వే నిర్వహించి బి.పి. షుగర్ ,హిమోగ్లోబిన్ పరీక్షలను ఇంటివద్దనే చేస్తారు. ప్రజలు సందేహించకుండా, నిర్లక్షము చేయకుండా ఆలస్యము చేయకుండా కాన్సర్ ముందస్తు పరీక్షలను ఇంటివద్దనే చేయించుకొని క్యాన్సరుపై విజయం సాధించవలసినదిగా కలెక్టర్ కోరారు. గృహసందర్శనములు, కాన్సర్ స్రీనింగ్ పరీక్షలు చేయు సిబ్బందికి ప్రజలు సహకరించివలసినదిదిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు, నోడల్ అధికారి డాక్టర్ భగీరధి, డాక్టర్ పద్మజ, డాక్టర్ అనిల్, డాక్టర్ హకీమ్, మాస్ మీడియా అధికారి డి శ్రీనివాసులు, జిల్లా ఏపిడమాలజిస్ట్ డాక్టర్ డి విక్టర్ బాబు, ఎన్‌జిఓ ప్రతినిధి సాగర్, నల్లూరి నర్సింగ్ కళాశాల విద్యార్థినులు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

---

# యువతకు కృత్రిమ మేధస్సు కల్పనకు నైపుణ్య శిక్షణ పై మాగుంట ప్రశ్న

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 4)



దేశంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో,ప్రకాశం జిల్లాలో యువతకు కృత్రిమ మేధస్సు, సంబంధిత కొత్త నైపుణ్య శిక్షణ అందించుటకు పరిశోధనలు, ప్రవేశపెట్టిన పథకాలు, నమోదయిన యువత, కేటాయించిన-వాడిన నిధులు, పరిశ్రమలకు అవసరమైన శిక్షణపై ప్రభుత్వ చర్యల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఆయన ప్రశ్నకు కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత సహాయక మంత్రి, జయంత్ చౌదరి సమాధానమిస్తూ 2015 నుండి దేశంలోని యువతకు కృత్రిమ మేధస్సు, సంబందిత కొత్త నైపుణ్య శిక్షణ అందించుటకు కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్తాపకత మంత్రిత్వ శాఖ పి యం కౌశల్ వికాస్ యోజన పథకం ద్వారా పలు శిక్షణా కార్యక్రమాలను అమలుచేస్తున్నారని, 2024 డిసెంబర్ నాటికి దేశంలో 36,973 మంది యువకులు కృత్రిమ మేధస్సు కోర్సులలో నమోదుకాగా, రూ.713.61 లక్షలు నిధులు విడుదలయినదని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 10 జిల్లాలలో 1,982 మంది యువకులు నమోదుతో రూ.81.57 లక్షలు విడుదలకాగా, ప్రకాశం జిల్లాలో ఇంకా ఎవరు, కాలేదని తెలిపారు. మైక్రోసాఫ్ట్ ,ఎడునెట్ ఫౌండేషన్ సహకారంతో డైరెక్టోరేట్ జనరల్ ఆఫ్ ట్రైనింగ్ వారు ఒక సంవత్సర ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ కోర్సును 2024-25లో అమలుచేసిందని, ఈ కోర్సులో 442 ట్రైనీస్ చేరారని తెలిపారు. కేంద్ర నైపుణ్యాభివృద్ధి ,వ్యవస్తాపకత మంత్రిత్వ శాఖ వారు ప్రారంభించిన ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ కార్యక్రమం ద్వారా అన్ని రకాల కొత్త నైపుణ్య శిక్షణలను అందించుచున్నదని, ఈ కార్యక్రమంలో దేశంలో 8.96 లక్షల మంది యువత నమోదుకాగా, ఆంధ్రప్రదేశ్‌లో 1.13 లక్షల మంది నమోదయ్యారని, మొత్తంలో 1.68 లక్షల మంది శిక్షణ పూర్తిచేశారని, ప్రస్తుతం 157 కోర్సులను అమలుచేయుచున్నదని తెలిపారు. పరిశ్రమలకు అవసరమైన శిక్షణా కోర్సులకు సంబంధించి, పరిశ్రమల నిపుణులు, విద్యా సంస్థల, రాష్ట్రాల ప్రతినిధులతో సంప్రదించి "వృత్తి నిపుణుల పథకం" "పియం కౌశల్ వికాస్ యోజన పథకం" ద్వారా యువతకు పలు కొత్త శిక్షణా కార్యక్రమాలను ప్రభుత్వం అమలుచేయుచున్నదని కేంద్ర మంత్రి తెలిపారు.

# విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి

### యువత ఉద్యోగాలు అడగడం కాదు, ఇచ్చే స్థాయికి ఎదగాలన్నదే చంద్రబాబు నాయుడు ఆశయం

### డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి


(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 4)



విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి అన్నారు. మంగళవారం ఒంగోలులోని పేర్నమిట్టలో ప్రతిభా కళాశాల వార్షికోత్సవంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితాన్ని నిర్ణయించేది విద్యార్థి దశ అని విద్యార్థులు చెడు అలవాట్లకు లోనవుకుండా క్రమశిక్షణతో కష్టపడి చదవాలన్నారు. విద్యకే కూటమి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతనిస్తోందని, గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేశామన్నారు. లోకేశ్ మంత్రిగా విద్యాశాఖలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని, లోకేశ్ చేతిలో రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్ సురక్షితంగా ఉందన్నారు. యువత ఉద్యోగాలు అడగడం కాదు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని చెప్పారు. జిల్లాలో పరిశ్రమలు పెట్టుబడులు తీసుకొచ్చి చదువుకున్న యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా తక్కువ ఫీజుతో వేలాదిమంది విద్యార్థులకు విద్యనందిస్తూ, వందలాది మంది సిబ్బందికి ఉపాధి కల్పిస్తున్న ప్రతిభా కళాశాల యాజమాన్యాన్ని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అభినందించారు.

# ఘనంగా సూర్యనారాయణ స్వామి రథసప్తమి వేడుకలు






(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఫిబ్రవరి 4)

మండలంలోని దేవరాజు గట్టు గ్రామంలో కొండ మీద వెలిసిన శ్రీ సూర్యనారాయణ స్వామి రథసప్తమి సందర్భంగా మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ నేపథ్యంలోనే సూర్యనారాయణ స్వామి గుడిలో మహిళలు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. స్వామివారికి తీర్థప్రసాదాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భజనలు, మద్యాహ్నం భోజనాలు, కోలాటం ంటి సాంస్క్ర తిక కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు వచ్చిన భక్తులకు తీర్థప్రసా దాలు స్వీకరించిన అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల పార్టీ కన్వీనర్ మెట్టు శ్రీని వాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెట్టు లక్ష్మి శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ దండా వెంకటరమణమ్మ, వెంకటేశ్వరరెడ్డి, వార్డ్ మెంబర్ ఆనెకాళ్ళ దుర్గ శ్రీనివాసరెడ్డి, ఆనెకాళ్ల శ్రీనివాసరెడ్డి, మండల నాయకులు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# 6న మండల అధికారులతో సమీక్ష సమావేశం

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 4)



ఈ నెల 6వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు పొన్నలూరు మండల అధికారులతో సమీక్ష సమావేశం కార్యక్రమం జరుగుతుందని టిడిపి మండలాధ్యక్షుడు అనుమోల సాంబయ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల తెలుగుదేశంపార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# డీజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 4)



ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలులోని డీజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపుకు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. పీ ఏజి కన్వెన్షన్ సెంటర్లో హెచ్ సీ జి ఎం ఎన్ ఆర్ క్యాన్సర్ సెంటర్, చైతన్య కార్డియాక్ సెంటర్, స్మార్ట్ విజన్ ఐ సెంటర్‌కు చెందిన వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉదయం 9 గంటల నుండే పెద్ద సంఖ్యలో ప్రజలు చేరుకొని ఉచిత వైద్య పరీక్షలు చేయించుకునేందుకు క్యూ కట్టారు. డీ జే ఆర్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ దామచర్ల నాగసత్యలత, ట్రస్ట్ చైర్మన్ దామచర్ల అనీషా లక్ష్మి దగ్గరుండి మెగా మెడికల్ క్యాంపును పరిశీలించారు. వైద్య పరీక్షలు చేయించుకునేందుకు వచ్చిన ప్రతి ఒక్కరినీ పేరు పేరున పలుకరించి వారికి అవసరమైన విభాగాల వద్దకు పంపించారు. డీజేఆర్ ట్రస్ట్ వాలంటీర్లు వైద్య శిబిరానికి వచ్చిన వారు ఇబ్బందులు పడకుండా చూశారు. డీజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్ సందర్శించారు. వైద్య పరీక్షలు చేయించుకునేందుకు వచ్చిన వారితో మాట్లాడారు. ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంపై ప్రజలు దామచర్ల కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్లో తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ దామచర్ల నాగసత్యలత తెలిపారు.








# ఘనంగా కామ్రేడ్ నీరుకట్టు మస్తానయ్య 26వ వర్ధంతి

### నివాళులర్పించిన జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్




(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 4)

పామూరు పట్టణంలోని స్థానిక నిరుకట్టు మస్తానయ్య ఇంటి వద్ద 26వ వర్ధంతి సందర్భంగా జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ నివాళులర్పించారు. అనంతరం దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. నీరుకట్టు మస్తానయ్య కుటుంబ సభ్యులు, చాంద్ బాష, ఇండ్ల నరసింహారావు, పుప్పాల రామ్మూర్తి, కటకం భాను, కంది శెట్టి హజరత్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో బోయళ్ల నారాయణరెడ్డి, వరికుటి చిరంజీవి ప్రత్యేక పూజలు






(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 4)

సిఎస్‌పురం మండలం కోయిలంపాడు గ్రామంలో వెలిసియున్న శ్రీ మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో మాజీ సింగల్ విండో చైర్మన్ బోయళ్ల నారాయణరెడ్డి టిడిపి నాయకులు వరికూటి చిరంజీవి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారి ఇద్దరికీ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి శేష వస్త్రంతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది అర్చకులు పలువురు పాల్గొన్నారు.

# అంధుడికి సూర్యశ్రీ ట్రస్టు రూ.80వేలు ఆర్థిక సాయం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 4)

తన పేరు వరికుప్పల బాలరాజు. తెలంగాణ రాష్ట్రం జడ్చర్ల, మహబూబ్ నగర్‌లో నివసిస్తూ ఉంటారు. వారి వృత్తి బండరాళు కొట్టే పని. ఒక రోజు గ్రానైట్ కంపెనీలో రాళ్లు పగలగొడుతుండగా అవి బరస్ట్ అయ్యి రాపిడి వలన అగ్నిపుట్టి బాంబ్ పేలినట్లు, ఆ రాళ్లు చిందేటప్పుడు ముఖం మీదను బాడీ మొత్తం బాలరాజు మీద పడి కళ్ళు పూర్తిగా పోయాయి. సయాటికా కూడా తీవ్రస్థాయిలో వచ్చింది. అప్పుడు నుంచి తన భార్య ఇళ్లల్లో పనిచేసుకుంటూ కష్టపడి కుటుంబం నడుపుకుంటున్నారు. ఒంగోలులోని సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ వారు దివ్యాంగులకు, పేదవారికి, విద్యార్థులకు సహాయం చేయటం చూసి ఒంగోలులోని సూర్య శ్రీ ట్రస్ట్ కి ఏదైనా ఒక బంకు ఏర్పాటు చేయమని సంప్రదించారు. స్పందించిన ట్రస్ట్ సెక్రటరీ సర్దార్ ప్రవాస భారతీయులైన మహేష్ తుమ్మలతో మాట్లాడి వారి సహకారంతో నేడు ట్రస్ట్ కార్యాలయంలో చైర్మన్ సయ్యద్ షహనాజ్ ద్వారా రూ.80 వేలు చెక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సెక్రటరీ సర్దార్, తదితరులు పాల్గొన్నారు.

# చిత్తడినేల సంరక్షణ - భూసారాన్ని కాపాడుకుందాం

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఫిబ్రవరి 4)

ప్రపంచ చిత్తడినేలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏపీఎన్‌జీసీ డైరెక్టర్ స్రవంతి మేడం ఆదేశానుసారం, జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్ సూచనల మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహమ్మదాపురం నందు ప్రధానోపాధ్యాయులు యాతం శ్రీనివాసరావు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. వక్తలు చిత్తడినేలల ప్రాధాన్యతను, పరిరక్షణను, జీవన వైవిధ్యాన్ని విద్యార్థులకు చక్కగా వివరించారు. చిత్తడినేలలను కాపాడుకోవలసిన అవసరాన్ని తెలియచేసినారు. ఈ సందర్భంగా పాఠశాలలో వకృత్వ, వ్యాస రచన, చిత్ర లేఖనం, క్విజ్ వంటి పోటీలను, పాటలు, నాట్యం, నాటకం వంటి సాహిత్య కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. పోటీలలో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ చింతం కొండయ్య, ఏపీఎన్‌జీసీ క్లస్టర్ కో ఆర్డినేటర్ శశిభూషణ్ గౌడ్, ఉపాధ్యాయులు నాగమణి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు, దద్దాల శ్రీనివాసులు, బాలయ్య, మోషే, నారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీదేవి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.



# సైబర్ నేరాల అడ్డుకట్టకు అవగాహనే అసలైన అస్త్రం

## పెద్దారవీడు, దోర్నాల పోలీస్ స్టేషన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ ఏఆర్ దామోదర్

## పోలీసు స్టేషన్ పరిసరాలు, రికార్డులు పరిశీలన, నమోదైన కేసులపై ఆరా

## ప్లాన్ ఆఫ్ యాక్షన్, క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పెండింగ్ కేసులను తగ్గించాలి

## నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడికి గట్టి చర్యలు తీసుకోవాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ




(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఫిబ్రవరి 4)

పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి పెద్దారవీడు, దోర్నాల పోలీస్ స్టేషన్‌లను మంగళవారం జిల్లా ఎస్పీ సందర్శించి పోలీస్ స్టేషన్ ఆవరణాన్ని,గదులను, రిసెప్షన్ కౌంటర్, పాత పోలీస్ క్వార్టర్స్, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ నిర్వహణ రికార్డులు, పట్టుబడిన ద్విచక్ర వాహనాలు, పలు సిడి ఫైల్స్‌ను, జనరల్ డైరీ తదితర రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. పోలీస్ స్టేషన్ లో పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని వాటిని త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి తక్షణమే పిర్యదుదారులకు పరిష్కారం అందించాలని, మహిళల భద్రత విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, మహిళలు, చిన్నారులపై జరిగే అకృత్యాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు, వారి విధుల వంటి వాటిపై ఆరాతీశారు. మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,రాత్రి వేళల్లో పోలీసులు పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, గస్తీ విధులు పటిష్టంగా నిర్వర్తించి నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. చెడు నడతకలిగిన వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, బీట్లు తిరిగే సమయంలో హిస్టరీ షీట్లు కలిగిన వారిని చెక్ చేయాలని, వారి కదలికలపై నిఘా పెట్టాలని, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్నారు. స్కూల్స్, కళాశాల విద్యార్థినిలకు గుడ్ టచ్ ,బాడ్ టచ్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గంజాయి లాంటి డ్రగ్స్ వలన కలిగే అనర్థాల గురించి, ప్రజలకు ఫేక్ లోన్ యాప్స్, ఇన్వెస్ట్ మెంట్ లోన్ ఫ్రాడ్స్, ఓటీపీ మోసాలు మరియు ఇతర సైబర్ నేరాలపై విస్తృత అవగాహనా కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ వాడాలని, రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, ప్రతి గ్రామంలో ప్రజలకు సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. స్టేషన్లో పని చేస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు.

ప్రతి పోలీస్ స్టేషన్లో కనీస మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో వుంటూ ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు. జిల్లా ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పీ నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర, వై పాలెం సిఐ ప్రభాకర్‌రావు, పెద్దారవీడు ఎస్ఐ అనిల్ కుమార్, దోర్నాల ఎస్ఐ వి మహేష్, సిబ్బంది ఉన్నారు.





# విప్ ఉల్లంఘించిన వైసీపీ కార్పొరేటర్ల పై చర్యలు తీసుకోవాలి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 4)

డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో విప్ ఉల్లంగించిన కార్పొరేటర్ల పై చర్యలు తీసుకోవాలని కోరుతూ వైసీపీ నేతలతో కలిసి మంగళవారం ఎన్నికల ప్రిసైడింగ్ అధికారిని కలిసివినతి పత్రం అందజేశారు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి. నెల్లూరు జిల్లా కలెక్టరేట్‌లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ కార్పొరేటర్లు, నాయకులతో కలిసి ప్రిసైడింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ కార్తీక్‌ని కలిసి డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో విప్ ఉల్లంఘించి వైసీపీ అభ్యర్థికికాకుండా ఇండిపెండెంట్ అభ్యర్థికి ఓటు వేసిన వైఎస్ఆర్సిపి కార్పొరేటర్ల పై అనర్హత వేటు వేయాలని కోరుతూ వైసిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ప్రిసైడింగ్ అధికారికి వినతి పత్రం అందజేశారు. తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఓటు వేసిన కార్పొరేటర్ల పైచట్టపరంగా చర్యలు తీసుకోవాలని చంద్రశేఖర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్ , హంజా హుస్సేనీ , కార్పొరేటర్లు కరీముల్లా ,వేలూరు ఉమా మహేష్ , ఊటుకూరు నాగార్జున, నేతాజీ సుబ్బారెడ్డి, నీలి రాఘవరావు, బొబ్బల శ్రీనివాస్ యాదవ్, కామాక్షి దేవి, గుంజి జయలక్ష్మి, వైసిపి నాయకులు పేర్నేటి కోటేశ్వరరెడ్డి, రవూఫ్, మున్వర్, అలీం, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు కార్మికుల పోరాట స్ఫూర్తితో 11న చలో ఢిల్లీకి తరలిరండి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 4)


విశాఖ ఉక్కుని కాపాడుకోవడానికి ఉక్కు ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న పోరాట స్ఫూర్తితో ఎల్ఐసిని కాపాడుకోవడం కోసం ఎల్ఐసి ఏజెంట్లు ఉద్యమించాలని ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎలైసిఎఒఐ) నెల్లూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి నరసింహారావు పిలుపునిచ్చారు. మంగళవారం నాడు స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో యూనియన్ ఒంగోలు బ్రాంచ్ 5వ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ ఎల్ఐసి ని విచ్చినం చేసేందుకు మోడీ ప్రభుత్వం అనేక కుట్రలకు పాల్పడుతుందన్నారు. ఐఆర్డిఎఐని అడ్డుపెట్టుకొని సంస్థను దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఈ ప్రయత్నాలు విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 11న ఛలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్లు వేలాదిగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బెజవాడ శివయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.వెంకట్రావు, బ్రాంచి సీనియర్ నాయకులు కె.బాలచంద్రం, నల్లూరి వెంకట్రావు, జిల్లా కార్యదర్శి ఆర్.రామకోటి రెడ్డి, బ్రాంచి అధ్యక్ష, కార్యదర్శులు యం.వెంకటేశ్వర్లు, సి.హెచ్.వి.సుబ్బారెడ్డి పాల్గొన్నారు. బ్రాంచి మేనేజర్ యస్.డి.రెహమాన్, డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ యూనియన్ అధ్యక్షులు వై ప్రసాద్, ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూరాంబాబు, కేశవరావు, సిఐటియు నగర అధ్యక్షులు సి.హెచ్ రాంబాబు సౌహార్ద సందేశాలు ఇచ్చారు.

# శ్రీగిరిలో భక్తి శ్రద్ధలతో ఆదిత్య హోమం

# శ్రీగిరికి రథ సప్తమి శోభ







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 4)

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మంగళవారం రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీవారికి సూర్య ప్రభ వాహన సేవను నేత్ర పర్వంగా నిర్వహించారు. సూర్య ప్రభ వాహనం పై విశేష అలంకరణలో కొలువు తీరిన శ్రీవారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించి భక్త్యంజలులు సమర్పించారు. ఆదిత్య హోమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు. శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణా రావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారిలతో పాటు ఆలూరు జై శంకర్ తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ఆధార్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఫిబ్రవరి 4)

గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆధార్ సేవలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. సోమవారం కనిగిరి పట్టణంలోని నాల్గవ సచివాలయంలో ఆధార్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఆధార్ కేంద్రంలో ప్రజలకు ఆధార్ సేవలు సక్రమంగా అందిస్తున్నారా లేదా అని స్థానిక ప్రజలను అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందాలంటే ఆధార్ కార్డు తప్పనిసరని ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు పొందాలన్నారు. క్రొత్త ఆధార్ కార్డు నమోదు చేయడంతో పాటు ఐదేళ్లు దాటిన పిల్లలకు ఆధార్ కార్డు అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు.పేరు అడ్రాస్ మొబైల్ నంబర్ మార్పులు చేయడం జరుగుతుందన్నారు.కనుక ప్రతి ఒక్కరు సద్వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ ఖాజా, రసూల్, పవన్ కుమార్, వెల్ఫేర్ నారాయణ, మహిళా పోలీస్ ఆయిషా, ఏఎన్ఎం ఉమా, ప్లానింగ్ సెక్రెటరీ చిన్న నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# కందులను రూ.7550లకు కొనుగోలు చేస్తాం


## ఏఓ వెంకటేష్





(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, ఫిబ్రవరి 4)

మండలంలోని సన్నమూరు, అంకేపల్లి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ ఈ ఏడాది ఏపీ మార్క్ ఫెడ్ మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కందులు కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ముందుగా కందులు పండించిన రైతులందరూ సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో సీఎం ఏపీపీలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. కనీస మద్దతు ధర క్వింటాలకి రూ.7,550గా ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. కావున 2024 ఖరీఫ్ సీజన్లో కంది పంట నమోదు చేయించుకున్న రైతులందరూ సంబంధిత రైతు సేవా కేంద్రాల వద్దకు వెళ్లి కందుల కొనుగోలుకి రిజిస్ట్రేషన్ చేయించుకోగలరని తెలియజేశారు. అనంతరం కంది పంట క్షేత్ర పర్యటన చేసి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి డేవిడ్, విస్తరణాధికారి కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు చిన్న బాబు, మాజీ సర్పంచ్ లక్కులు, గ్రామ రైతులు పాలుగుండ్ల బలరామిరెడ్డి, చింతల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.




# క్యాన్సర్ పై పోరులో మేము సైతం

# అంటున్న ఒంగోలు వైద్య కళాశాల, జిజిహెచ్

## ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భగా ర్యాలీ నిర్వహించిన విద్యార్థులు, సిబ్బంది, డాక్టర్లు

## 'యునైటెడ్ బై యూనిక్' థీమ్‌తో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 4)

క్యాన్సర్ నివారణ, చికిత్స విషయంలో పలు సేవలు జి జి హెచ్ లో అందుబాటులో ఉన్నాయని, ఈ మేరకు నిబద్ధత కలిగిన వైద్య సేవలు అందిస్తామని వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా ఏడుకొండల రావు, సూపరెంటెండెంట్ డాక్టర్ టి. జమున వెల్లడించారు. కళాశాల ప్రాంగణం నుంచి క్యాన్సర్ ర్యాలీని అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ అద్దయ్య, డిప్యూటీ సూపరెంటెండెంట్ డాక్టర్ నామినేని కిరణ్‌లతో కలసి ప్రారంభించారు. ఈ ఏడాది 'యునైటెడ్ బై యూనిక్' అనే థీమ్ ని తీసుకొచ్చారని, క్యాన్సర్‌ను దూరం చేసి వివిధ అంశాలపై దృష్టి సారించడమే దీని లక్ష్యం వీరు తెలిపారు. జిజిహెచ్‌లో ప్రివెంటివ్ ఆంకాలజితో పాటు సర్జికల్ ఆంకాలజి విభాగాలు ఉన్నాయని, ప్రజలకు ఎటువంటి వైద్య సేవలు అయినా అందించేందుకు సిద్ధంగా వున్నారని తెలిపారు. డెంటల్ విభాగంలో వెల్స్కోప్ అనే పరికరం ద్వారా పొగాకు నమలడం ద్వారా వచ్చే నోటి క్యాన్సర్‌ను గుర్తించే సౌలభ్యం ఉందన్నారు. ఈ ర్యాలీలో సర్జికల్ ఆంకాలజి స్పెషలిస్ట్ డాక్టర్ కిషన్ బాబు, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ బి.తిరుమలరావు , ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# ఐజీ త్రిపాఠికి ఫిర్యాదు చేశారని బాధితుల పైనే తప్పుడు కేసు కట్టిన తాలూకా సీఐ

## టీడీపీ పాలనలో బాధితులపై పెరిగిన తప్పుడు కౌంటర్ కేసుల సంస్కృతి

## అక్రమ కేసులు, అక్రమ నిర్బంధాలు తనకు కొత్తేమీ కాదు

## తప్పుడు కేసు కట్టి తనను బెదిరించాలని చూసిన సిఐకు అభినందనలు

## దళిత నేత నీలం నాగేంద్ర



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 4)

దళిత బాలికపై అసభ్యంగా ప్రవర్తించిన యువకులపై పోలీసులు కేసు నమోదు చేయడం లేదని గుంటూరు ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠికి ఫిర్యాదు చేసిన బాధితులపై, బాధితులకు అండగా నిలిచిన తనపై తప్పుడు కౌంటర్ కేసు నమోదు చేసిన ఒంగోలు తాలూకా సిఐ అజయ్ కుమారుకు దళిత నేత నీలం నాగేంద్రరావు అభినందనలు తెలిపారు. మంగళవారం ఒంగోలులోని తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ, బాధితులు ఐజి ని కలవడం నేరమా అని ప్రశ్నించారు. తాలూకా సిఐ అజయ్ కుమార్ దృష్టిలో ఐజిని కలవడం నేరం లాగే ఉందని, అందుకే బాధితురాలు అన్నయ్య మేళం శాంతి వర్ధన్, తల్లి రమణపై కౌంటర్ కేసు నమోదు చేశారన్నారు. ఒంగోలు పట్టణంలోని కేశవరాజుకుంటకు చెందిన ఎస్సీ బాలిక పట్ల స్థానిక యువకులు కొద్దిరోజులుగా అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని, బాలిక అన్న, తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. నిందితుల్లో ఒకరి తల్లి మల్లేశ్వరి తెలుగుదేశం పార్టీ నాయకురాలు కావడంతో, తనకున్న పరిచయాలను ఉపయోగించుకొని కేసు కట్టకుండా సీఐ అజయ్ కుమార్ పై ఒత్తిడి తెచ్చారన్నారు. సిఐ అజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్సై అనిత, పావనిలు బాధితులపై బెదిరింపు ధోరణితో మాట్లాడారన్నారు. కేసు కట్టకుండానే బాలికను భయపెట్టేందుకు సెల్‌ఫోన్‌తో వీడియోలు తీసారన్నారు. కేసు కట్టకుండా, డీఎస్పీ లేకుండా వీడియో ఎలా తీస్తారని నాగేంద్ర ప్రశ్నించారు. వరుసగా 3 రోజుల పాటు బాధితుల్ని స్టేషన్ చుట్టూ తిప్పించుకుని కేసు కట్టలేదన్నారు. దీంతో బాధితులు తన దగ్గరకు వచ్చి సమస్య చెప్పుకున్నారన్నారు. ఈ క్రమంలో తాను సిఐ అజయ్ కుమార్ తో మాట్లాడారన్నారు. శనివారమే కేసు నమోదు చేస్తామని పోలీసులు చెప్పారని, కేసు నమోదు చేయకపోవడంతో, సోమవారం ఒంగోలు వచ్చిన ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠిని కలవాల్సిందిగా బాధితులకు సూచించారన్నారు. మాల మహానాడు నాయకుడు కాకుమాను రవి బాధితుల్ని వెంటబెట్టుకొని ఐజిని కలిసారన్నారు. స్పందించిన ఐజీ నిందితులపై కేసు నమోదు చేయాల్సిందిగా ఆదేశించారన్నారు. మల్లేశ్వరి అండ్ టీం పై కేసు కట్టడం ఇష్టం లేని తాలూకా సిఐ అజయ్ కుమార్ తప్పనిసరి పరిస్థితుల్లో ఎస్సీ ఎస్టీ యాక్టు, ఫోక్సో యాక్ట్ క్రింద పవన్, అర్జున్, బాబు, మున్నా, కౌశిక్, అరుణ, మల్లేశ్వరిలపై క్రైమ్ నెంబర్ 56/25 గా కేసు నమోదు చేశారన్నారు. ఐజి చెప్పడం వల్ల కేసు కట్టాల్సి వచ్చిందని తెలుగుదేశం పార్టీ నాయకులకు సంజాయిషీ చెప్పుకున్న ఒంగోలు తాలూకా సిఐ అజయ్ కుమార్ అహం దెబ్బతిని బాధితురాలి అన్న, అమ్మతో పాటు దళిత నాయకులపై అక్రమ కేసు క్రైమ్ నెంబర్ 57/25 నమోదు చేశారని నాగేంద్ర మండిపడ్డారు. అక్రమ కేసులు, అక్రమ నిర్బంధాలు తనకేమీ కొత్త కాదన్నారు. తప్పుడు కౌంటర్ కేసులతో బాధితుల్ని వేధించడం టిడిపి పాలనలో పెరిగిందన్నారు. తాలూకా పోలీసులు నమోదు చేసిన తప్పుడు కౌంటర్ కేసు 57/25 పై గుంటూరు ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠికి ఫిర్యాదు చేస్తామని, తప్పుడు కేసు తొలగించకుంటే న్యాయ పోరాటం చేస్తామని నాగేంద్ర హెచ్చరించారు. టీడీపీ పాలనలో దళితులపై తప్పుడు కౌంటర్ కేసుల సంస్కృతికి క్రైమ్ నెంబర్ 57/25 మరో ఉదాహరణ అన్నారు.

# గుండెపోటు బాధితులకు ఉలవపాడు సిహెచ్‌సిలో అత్యవసర వైద్య

## ఒక్క సూది మందుతో ప్రాణాలు నిలిపే వైద్యం

## మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి హరీష్






(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 4)

మండల కేంద్రమైన ఉలవపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి హరీష్ మాట్లాడుతూ గుండెపోటు మన పాలిట పిడుగుపాటు లాంటిది. ఉన్నట్టుండి విరుచుకుపడి ప్రాణాన్ని గాలిలో దీపంలా మార్చేస్తుంది. గుండెపోటుకు గురైన సమయంలో స్థానికంగా ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రంలో అత్యవసర వైద్యం కు అన్ని ఏర్పాట్లు ఉన్నాయని మంగళవారం రోజున ఒక సమావేశంలో తెలిపారు. గుండె నొప్పి రోగులకు మొదటి గంటలోనే ప్రాథమిక పరీక్షలు నిర్వహించి రోగులకు స్వాంతన చేకూరేలా హబ్ అండ్ స్పోక్ విధానంలో 40 వేలు ఖరీదు చేసే టేనెక్టే ప్లస్ ఇంజక్షన్ ను అవసరమైన రోగులకు ఉచితంగా అందజేయనున్నట్లు గుండె నొప్పి వచ్చినప్పుడు ఆస్పత్రికి వస్తే మొదట వైద్యులు ఈసీజీ తీసి రోగుల సమస్యను పెద్ద ఆస్పత్రి (హబ్) ఉన్నత వైద్య నిపుణులు వాటిని పరిశీలించి రోగులకు ఇంజక్షన్ అవసరమో లేదో చెప్తారని దాన్ని బట్టి అవసరమైన వారికి స్థానిక ఆస్పత్రి వైద్యులే ఇంజక్షన్ ఇస్తారన్నారు. ఇప్పటివరకు మన సిహెచ్ సి లో సుమారు 83 మంది రోగులు చాతి నొప్పితో వచ్చి ఉండగా వారికి ఈసీజీ పరీక్షలు చేసి వారిలో నలుగురికి గుండె సమస్య ఉన్నట్టు గుర్తించి ఆ నలుగురికి ఇంజక్షన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా మనకు ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయని కాబట్టి అత్యవసర చికిత్స తో రోగులు ప్రయోజనం పొందుతారని వారికి సరైన వైద్యం అందుతుందని తెలియజేశారు. అదేవిధంగా కొంతకాలంగా ప్రజలకు చేరువలో గైనకాలజిస్ట్ అందుబాటులో లేనందువలన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చొరవతో ఉదయగిరిలో గైనకాలజిస్ట్ గా విధులు నిర్వహిస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తున్నడాక్టర్ జి రవీంద్రనాథ్ ఠాగూర్ ని ఉలవపాడుకు డిప్యూటేషన్ పై సామాజిక ఆరోగ్య కేంద్రానికి ఏర్పాటు చేయడం జరిగిందని. చుట్టుపక్కల గ్రామ ప్రజలు ఈ సదవకాశాన్ని ఆయన సేవలను అందిపుచ్చుకోవాలని ప్రతి వ్యాధికి అవసరమైన డాక్టర్లు24,7 అందుబాటులో ఉంటారని, మందులు పరికరాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం అందించే సేవలను అందిపుచ్చుకోవాలని ఉలవపాడు సిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరీష్ తెలిపారు.

---

# కరవది శివానంద హైస్కూల్లో రథసప్తమి







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 4)

తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మప్రచారపరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం రథసప్తమి పర్వదినం వేడుకలు కరవది శివానంద హైస్కూల్‌లో వైభవంగా జరిగాయి. సమస్త చరాచర జీవకోటికి ప్రాణదాత, జీవపోషకుడు, ఆరోగ్యప్రదాత, ప్రత్యక్ష దైవమైన శ్రీ సూర్యనారాయణ స్వామికి ఉదయం విద్యార్థులచే పూజ కార్యక్రమం, ఆదిత్యహృదయ పారాయణం చేయించడం జరిగింది. అనంతరం యోగ మాస్టర్ శ్రీ వెన్నెల సుబ్బారావు విద్యార్థులచే సూర్య నమస్కారములు చేయించారు. స్కూల్ కరస్పాండెంట్ గంజాం సత్య సాయిబాబు రథసప్తమి విశేషాలు ప్రవచనం చేశారు. అనంతరం తీర్థ ప్రసాదవినియోగం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి గీతాలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం టిటిడి ప్రోగ్రాం అసిస్టెంట్ రావినూతల రామకృష్ణ నిర్వహించారు.

# నూతన ఎపిఓ గా భాధ్యతలు చేపట్టిన పల్లెపోగు మోషే



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఫిబ్రవరి 4)

పుల్లలచెరువు మండల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీఓగా పల్లెపోగు మోషే భాధ్యతలు చేపట్టారు. ఉపాధి హామీ పథకంలో మండలం చాలా వెనకబడి ఉన్నది ప్రస్తుతం బాధ్యతలు చేపట్టిన ఏపీవో మండలంలో ప్రజలకు ఉపాధి పనులు కల్పించి ముందుకు తీసుకువెళ్తారని ప్రజలు ఆశిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిడి ఆదేశాల మేరకు ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యలను 100 శాతం పూర్తి చేయడానికి తగు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. మండలంలో వంద రోజులు పని పూర్తి చేసే కుటుంబాలు పెంచే దిశగా ముందుకు అడుగులు వేస్తామని తెలియజేశారు. పని చేసిన కూలీలకు వారీ ఖాతాలో నగదు జమ కాకపోయినా తన దృష్టికి తీసుకొస్తే ఆ సమస్య పరిష్కరిస్తానని ఆయన అన్నారు.

# పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చెయ్యాలి

## - సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

## - ట్రాఫిక్ నివారణ, రోడ్డు ప్రమాదాల పై ప్రత్యేక దృష్టి సారించాలి

## - చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టి నివారించాలి

## - ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం - జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఫిబ్రవరి 4)

పుల్లల చెరువు పోలీస్ స్టేషన్‌ను మంగళవారం జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ నిర్వహణ, పరిసర ప్రాంతాలు,పోలీస్ పాత క్వార్టర్స్, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డులను పరిశీలించారు. పాత పెండింగ్ కేసులు పురోగతి, దర్యాప్తు ఏ విధంగా జరుగుతున్నది మొదలగు అంశాలను గూర్చి ఆరా తీసి సదరు కేసుల ఛేదింపునకు దోహదపడే దర్యాప్తు విధానాలపై పోలీసులకు ఎస్పీ పలు సూచనలు చేసారు. స్టేషన్లో నిర్వహించే రికార్డ్స్ పెండింగ్ లేకుండా సక్రమంగా నిర్వహించాలని, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు,ప్రాపర్టీని అధికారుల అనుమతితో డిస్పోసల్ చెయ్యాలని ఆదేశించారు. నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాల పాత్ర చాలా ముఖ్యమైందని, నేరాలు నియంత్రణకు, చైన్ స్నాచింగ్ కేసులు సీసీ కెమెరాల ద్వారానే నేరస్తులను గుర్తించ వచ్చునని, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలిసులతో సమానమన్నారు. ప్రజలకు సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు.నేరాల నియంత్రణకు సిసి కెమెరాలు ఎంతోగాను ఉపయోగపడతాయన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దొంగతనాలు, ఇతర నేరాలు జరగకుండా పగలు, రాత్రి ముమ్మరంగా గస్తీ నిర్వహించాలని ఆదేశించారు. ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలని, రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పాత నేరస్థులు, సస్పెక్ట్‌ల కార్యకలాపాలపై నిఘా ఉంచాలన్నారు.సైబర్ నేరగాళ్ల ఉచ్చులో ప్రజలు పడకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. సైబర్ నేరగాళ్ల బారిన పడినవారు వెంటనే 1930కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది పని తీరు, వారి సమస్యలుపై ఆరా తీశారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు.వృత్తి పరమైన సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, పరిశీలించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. పోలీస్ స్టేషన్ లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని క్రైమ్ రేటును మరింత తగ్గించేందుకు కృషి చేయాలని, కేసులను త్వరిత గతిన పూర్తిచేసి భాదితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త సమస్యలు ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు.జిల్లాలో దొంగతనాల కట్టడిపై దృష్టి పెట్టాలి. సాయంత్రం వేళల్లో రోడ్డుపై విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ లు నిర్వహించాలని అన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో మొక్కల నాటి, ఆవరణ పరిశుభ్రంగా, పచ్చదనం ఆహ్లాదకరంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డిఎస్పీ నాగరాజు, యర్రగొండపాలెం సిఐ ప్రభాకర్, స్పెషల్ బ్రాంచ్ సీఐ రాఘవేంద్రరావు, ఎస్ఐ సంపత్ కుమార్, ఎఎస్ఐ నాయుడు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.









# మా బడి మాకే కావాలి

# రెడ్డి కొత్తపల్లి రెండు మాదిగ పల్లెల విద్యార్థుల తల్లిదండ్రులు

## ఎంఈఓకు వినతి పత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామస్తులు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఫిబ్రవరి 4)

సిఎస్‌పురం మండలంలోని రెడ్డి గారి కొత్తపల్లి రెండు మాదిగ పల్లెల యందు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సిపి బడి ఉన్నది ఆ బడిలో సుమారు విద్యార్థులు 40 మంది బడికి వెళుతుంటారు. ఈ మధ్యకాలంలో పాఠశాల విలీనం చేయటానికి ప్రయత్నిస్తున్నారని, ఆ మాదిగ పల్లె గ్రామస్తులు తెలుసుకొని స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు కనిగిరి నియోజకవర్గం కో ఇంచార్జ్ జెపి రాజు మాదిగ మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు బలబద్ర శ్రీను మాదిగ, ఎంఈఎఫ్ మండల అధ్యక్షులు నేదరపల్లి బెంజిమెన్ మాదిగ , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బలబద్ర రవి వీరి దృష్టికి తీసుకురాగా మండల ఎంఈఓ ప్రసాద్ కి మా స్కూలు మాకే కావాలి అని అర్జీ ఇచ్చారు. వారు మాట్లాడుతూ ప్రస్తుతం మా పాఠశాల నందు రెండు మాదిగ పల్లెలకు గాను 40 మంది విద్యార్థులు చదువుతున్నారు. మా పల్లెల నుండి రెడ్డి గారి కొత్తపల్లిలోని పాఠశాలకు సుమారు రెండు కిలోమీటర్ల దూరం ఉంది మధ్యలో వాగు కూడా ఉంది వర్షం పడినచో రెడ్డి గారి కొత్తపల్లి గ్రామమునందు బురద రోడ్లు గుంతలు, చిల్ల చెట్లతో కూడిన వాతావరణం ఉంది ఈ రోడ్డు మధ్యలో విషపురుగులు, వీధి కుక్కలు కలవు గనుక విద్యార్థుల తల్లిదండ్రులు తండ్రులమైన మేము ఊర్లో ఉన్న వారికి చదివితే చాలు అనుకుంటున్నాము. ఈ పాఠశాలలో గతంలో చదివిన విద్యార్థులు నవోదయ గురుకుల పాఠశాలకు ఇంతకుముందు ఎన్నడూ లేని విధంగా అర్హతలు సాధించారు గనుక మా పాఠశాలను మాకే ఇవ్వవలసిందిగా రెండు మాదిగ పల్లెలో 100 కుటుంబాలు నివసిస్తున్నాము . ఎంఈఓ లేని పక్షాన ప్రస్తుతం ఉన్న డిటికి అర్జీ ఇవ్వటం జరిగింది. ఎంఈఓకి ఫోన్ చేసి ఈ విధంగా ఇస్తున్నాం సార్ అని అంటే నిన్ననే మేము ఒక ఏకాభిప్రాయానికి వచ్చామని, మీ స్కూలు మీ వద్దనే ఉంటుందని, ఎటువంటి మార్పులు చేయమని అందరు విద్యార్థులు అక్కడే చదివే విధంగా మీ నిర్ణయం తీసుకున్నామని ఎంఈఓ అనటం చాలా సంతోషకరంగా ఉందని ఆ గ్రామస్తులు స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులుకు మందకృష్ణ మాదిగ తరపున సామాజిక ఉద్యమ నమస్కారాలు తెలిపారు.





## బీసీ కార్పొరేషన్ రుణాలపై అధికారులతో సమావేశం

### బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 4) బీసీ కార్పొరేషన్ లను అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తులు చేసుకోవాలని బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు అన్నారు. పెద్దారవీడు మండల కేంద్రంలో మంగళవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో బీసీ కార్పొరేషన్ లోన్ల విధివిధానాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ బీసీ కార్పొరేషన్ లోన్లు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.జనవరి 30 నుంచి ఫిబ్రవరి 7 వరకు మీ దరఖాస్తులు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు కూడా కార్పొరేషన్ లోన్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అనంతరం బీచెర్లోపల్లి గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. దీనిలో భాగంగానే గ్రామ సచివాలయంలో బీసీ కార్పొరేషన్ లోన్ ఎలా దరఖాస్తులు స్వీకరించాలో సిబ్బందికి తెలియజేశారు. గ్రామాల నుంచి ఎవరైనా సచివాలయానికి దరఖాస్తుల కొరకు వస్తే తప్పనిసరిగా దరఖాస్తులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జాన్ సుందరం, యుపిఆర్డి కే ఎస్ రాజు, సర్పంచ్ ఆకుమల్ల శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేత్ర పర్వం...రథ సప్తమి







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 4) ఒంగోలు నగరంలో రథ సప్తమి వేడుకలను నేత్ర పర్వంగా జరిపించారు. రథ సప్తమి సందర్భంగా ఒంగోలు నగరంలోని కేశవస్వామిపేటలో గల శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఉపాలయంగా పూజలందుకుంటున్న శ్రీ సూర్యనారాయణ స్వామి వారి సన్నిధిలో సూర్యభగవానునికి ప్రత్యేక అభిషేక కైంకర్యాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు గర్భాలయంలో గల శ్రీసూర్యనారాయణ స్వామికి పాలు, పెరుగు, తేనె, పంచదార, పన్నీరు లాంటితదితర ద్రవ్యాలతో అభిషేకాన్ని నేతోత్సవంగా జరిపించారు.అనంతరం హారతులను సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ప్రసిద్ధ శ్రీ చెన్నకేశవస్వామి వారి దేవస్థానంలో చెన్నకేశవుడు మహాతేజఃపూర్ణమైన సూర్యప్రభ వాహనం పైకొలువు తీరి భక్తులకు దర్శనమిచ్చారు. మేళతాళాలు మంగళవాయిద్యాలనడుమ జరిగిన ఈ ఉత్సవంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని ఉదయభానుని కిరణాల ప్రసరిస్తున్నవేళల్లో దేదేప్యమానంగా దర్శనమిస్తున్నచెన్నకేశవ స్వామి వారిని తిలకించి తరించారు. నగరంలోని దక్షిణం బజారులో గల శ్రీ అత్తి వేంకటేశ్వర స్వామి వారి మందిరంలో స్వామి వారు సూర్యప్రభ వాహనం పై కొలువు తీరి భక్తులకు దర్శనభాగ్యాన్ని కలిగించారు. కార్యక్రమంలో భాగంగా నిర్వాహకులు స్వామి వారి మూలమూర్తిని వివిధ రకాల స్వర్ణాభరణాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఆ పై శ్రీనివాసునిఉత్సవమూర్తిని సూర్యప్రభ వాహనం పై వేంచేయింపజేసి నగర పురవీధుల్లో భక్తిప్రపత్తుల నడుమ ఊరేగించారు. ఈ సందర్భంగ భక్తులు స్వామి వారికి అడుగడుగునా కర్పూర నీరాజనాలు సమర్పించారు.

## హిమ్ స్కాం తరహాలో భారీ ఆర్థిక కుంభకోణం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 4) కావలి ముసునూరు మర్రిచెట్టు గిరిజన కాలనీలో అనంతర్థ అసోసియేట్స్ పేరుతో బడా కార్యాలయం ఏర్పడింది. షేర్ మార్కెట్ ట్రైనింగ్ సెంటర్ పేరుతో మెహబూబ్ సుభాన్ నిర్వహిస్తున్నారు. లక్షకు నెలకు రూ.6,000 నుండి రూ.15,000లు రిటర్న్ అంటూ అనుమతులు లేకుండా షేర్ మార్కెట్ పేరుతో ఘరానా మోసం. హైదరాబాద్ బెంగళూరు ముంబై హెడ్ ఆఫీస్ అంటూ కస్టమర్లను నమ్మించిన కేటుగాడు. ప్రభుదాస్ లీలా దత్ ఫ్రాంచెస్ ఆఫీస్గా చెప్పుకుంటున్న వైనం. కానిస్టేబుల్ నుండి డిఎస్పీ దాకా మనీ స్కాంలో బాధితులుగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. 25 కోట్ల నుండి 50 కోట్ల రూపాయలు కస్టమర్ల నుండి వసూలు చేసినట్లు అనుమానం. 40 శాతం పోలీసులే ఇందులో పెట్టుబడి పెట్టినట్లు సమాచారం. పోలీసులకైతే లక్షకు రూ.15,000, సామాన్యులకు లక్షకు రూ.6,000 లెక్కన మూడు నెలలకు ఒకసారి సుభాని రిటర్న్ చేశాడు.

# ఫ్రెండ్లీ పోలీసులుగా మెలుగుదాం

### - ప్రజల పట్ల న్యాయం చేద్దాం - జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 4)

పోలీసులంటే ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని వారి సమస్యలను పరిష్కరించాలని ఫ్రెండ్లీ పోలీసులుగా వారి సమస్యలను పరిష్కరిద్దామని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ఎర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను రికార్డులను ఆయన పరిశీలించారు. గత కొద్ది కాలంగా నమోదు అయిన కేసులు వివరాలు వాటి పరిష్కార వివరాలను ఆయన రికార్డుల రూపేన పరిశీలించారు. నమోదైన కేసుల వివరాలపై ఆరా తీశారు. పోలీసు స్టేషన్ పరిసరాలు, రికార్డులు పరిశీలన, నమోదైన కేసుల వివరాలపై ఆరా తీశారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్, క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పెండింగ్ కేసులను తగ్గించాలని సత్వరమే వాటి పరిష్కార మార్గానికి పోలీసులు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడికి సిబ్బంది చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ప్రత్యక్ష పరిశీలన చేస్తూ పోలీసింగ్ చేపడుతూ నేరాలను కట్టడి చేయవలసిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. అలాగే ప్రస్తుతం జిల్లాలో సైబర్ నేరాలు అధికమయ్యాయని సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించవలసిన బాధ్యత ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ అయిన మనపైనే ఉందన్నారు. సైబర్ నేరాల అడ్డుకట్టకు ప్రజలకు అవగాహన కల్పించడమే అసలైన అస్త్రం అని ఆయన తెలిపారు. జిల్లాలో పోలీస్ సిబ్బంది క్రమశిక్షణ, వృత్తిపట్ల నిబద్ధత,అంకిత భావంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించి ప్రజల మన్ననలను పొందాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిబ్బందికి సూచనలు అందజేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణను ,గదులను, రిసెప్షన్ కౌంటర్, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. సంతృప్తి వ్యక్తం చేశారు . స్టేషన్ నిర్వహణ రికార్డులు, పట్టుబడిన ద్విచక్ర వాహనాలు, పలు సిడి ఫైల్స్‌ను, జనరల్ డైరీ తదితర రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారుల తో చర్చించారు. వారికి తగు సూచనలు అందజేశారు . యర్రగొండపాలెం సర్కిల్ పరిధిలో పోలీస్ స్టేషన్‌లో పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని వాటిని త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి తక్షణమే ఫిర్యాదుదారులకు పరిష్కారం అందించాలని, ముఖ్యంగా మహిళల భద్రత విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే మహిళలు, చిన్నారుల పై జరిగే అకృత్యాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులకు ప్రముఖ ప్రాధాన్యత కల్పించాలన్నారు . పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహించే సిబ్బంది ప్రజలకు జవాబు దారిగా ఉండాలని పోలీసులకు మచ్చ తెచ్చే విధంగా ఏ ఒక్కరు ప్రవర్తించకూడదని ఆయన హెచ్చరించారు. దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకొనవలసిన బాధ్యత పెట్రోలింగ్ వ్యవస్థ పైననే ఉందన్నారు. స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు, వారి విధుల వివరాలపై ఆరాతీశారు. మహిళల రక్షణకు స్థానిక సిబ్బంది తీసుకుంటున్న జాగ్రత్తలు తీసుకోవలసిన ప్రత్యేక చర్యలపై సిబ్బందికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు.రాత్రి వేళల్లో పోలీసులు పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, గస్తీ విధులు పటిష్టంగా నిర్వర్తించి నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. చెడు నడతకలిగిన వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, బీట్లు తిరిగే సమయంలో హిస్టరీ షీట్లు కలిగిన వారిని చెక్ చేయాలని, వారి కదలికలపై నిఘా పెట్టాలని, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్నారు. స్కూల్స్, కళాశాల విద్యార్థినిలకు గుడ్ టచ్ , బాడ్ టచ్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గంజాయి లాంటి డ్రగ్స్ వలన కలిగే అనర్థాల గురించి, ప్రజలకు ఫేక్ లోన్ యాప్స్, ఇన్వెస్ట్ మెంట్ లోన్ ఫ్రాడ్స్, ఓటీపీ మోసాలు ,ఇతర సైబర్ నేరాలపై విస్తృత అవగాహనా కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ వాడాలని, రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, ప్రతి గ్రామంలో ప్రజలకు సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. స్టేషన్లలో పని చేస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లో కనీస మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు. జిల్లా ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పీ నాగరాజు, వై పాలెం సిఐ ప్రభాకర్‌రావు, ఎర్రగొండపాలెం ఎస్ఐ పి చౌడయ్య, సిబ్బంది ఉన్నారు.










## మీరన్న మాకు న్యాయం చెయ్యండి సారూ జిల్లా ఎస్పీని వేడుకున్నమానేపల్లి గ్రామస్తులు





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 4) ఈ మధ్య కాలంలో పుల్లలచెరువు మండలం మానేపల్లి గ్రామంలో ఎస్సీ పాలాని చెందిన అగ్రవర్ణాల వారు కొండ అశోక్ మీద దాడి జరిగి సంగతి తెలిసిందే కానీ పుల్లలచెరువు స్టేషన్లో ఫిర్యాదు చేసి వారం రోజులైనా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధ్యుతుడు తల్లిదండ్రులతో కలిసి మంగళవారం యర్రగొండపాలెం స్టేషన్లో జిల్లా ఎస్పీ దగ్గర మొరపెట్టుకున్నారు. సాధారణ తనిఖీల్లో భాగంగా యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఎస్పీ ని మానేపల్లి పాలెం వాసులు కలిసి మేము అడిగేది న్యాయమే కదా సార్ అని జరిగిన విషయాన్ని ఆయనకు తెలియజేశారు. సానుకూలంగా స్పందించిన ఎస్పీ జరిగిన సంఘటనపై విచారణ జరిపి చట్టపరంగా నిందితులపై చర్యలు తీసుకొని తగిన న్యాయం చేస్తామని వారికి హామీ ఇచ్చారు.

## రహదారి భద్రత పై వాహనచోదకులకు అవగాహన






(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 4) 36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా తేదీ 04-02-2025న కందుకూరు పట్టణంలోని పామూరు రోడ్డు జంక్షన్ నందు కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టివిఎన్ లక్ష్మీ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై పలు వాహనచోదకులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ యొక్క ప్రాధాన్యత అదే విదంగా కార్ నడుపు నప్పుడు సీట్ బెల్ట్ ధరించుట వలన కలుగు ప్రయోజనముల గురించి వివరించుట జరిగినది. అదేవిధంగా కందుకూరు టాక్సీ స్టాండ్ ఓనర్ , డ్రైవర్ సోదరులను రవాణా శాఖ కార్యాలయం నందు రహదారి భద్రత పై అవగాహన కల్పించడం జరిగినది. మద్యం సేవించి వాహనమును నడుపు రాదని, తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించే వాహనమును నడుపవలెనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కందుకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ చెన్నూరి రాంబాబు, నెల్లూరు ఎన్ఫోర్స్మెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి గోపి నాయక్ పాల్గొన్నారు.

# మాదిగలు అందరు ఒక్కటవ్వాలి


### ఏబిసిడి వర్గీకరణ సాధించుకోవాలి











(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 4) యర్రగొండపాలెం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్‌లో మాదిగల మేధావుల సదస్సు విజయవంతంగా జరిగింది. ఈ సభనుద్దేశించి ప్రముఖ న్యాయవాది కత్తి చలమ రాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని 59యస్సీ కులాల మధ్య రిజర్వేషన్ ఫలితాలు సమానంగా పంపిణి కావాలంటే ఏ,బి,సి,డి లుగా యస్సీ లను వర్గీకరించటమే ఏకైక న్యాయం. 1994,జూన్ 7వ తేదీన ఒంగోలు సమీపము లో "ఈదుముడి " గ్రామములో 20 మంది సభ్యులతో ప్రారంభమైనది ఈ వర్గీకరణ. 1996 నుండి 1997 వరకు రామచంద్ర రాజు కమిషన్ వేసి, అధ్యయనం చేశారు. 1997,ఏప్రిల్ నాలుగవ తారీఖున నారావారి పల్లి నుండి మంద కృష్ణ మాదిగ పాదయాత్ర ప్రారంభించి 1997,జూన్ 6 వ తేదీకి హైదరాబాద్ చేరాడు.20 లక్షల మంది తో హైదరాబాద్ లో భారీ బహిరంగ సభ జరిగింది. ఆ రోజే చంద్రబాబు నాయుడు ప్రభుత్వం యస్సీ వర్గీకరణ కై జీ వో జరీ చేసాడు. ఆ జీ వో నెంబర్ 68,69 /7-6-1997.....అయితే మాల మహానాడు ఆర్టికల్ 338 అధికారణ దిక్కరించి హై కోర్టు లో పిటిషన్ వేశారు. అయితే హై కోర్టు లో ఆ జీ వో ను కొట్టివేసింది.. 2000 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినేన్స్ వేసి ఏక గ్రీవ తీర్మానం ఇచ్చింది. ఆ ఆర్డినేన్స్ మీద మాల మహానాడు మరలా హైకోర్టుకు వెళ్లారు. హై కోర్టు వర్గీకరణ సబబే అని తీర్పు నిచ్చింది. 2000 సంవత్సరం గవర్నర్ ఇచ్చిన ఆర్డినేన్స్ ను రాష్ట్ర ప్రభుత్వం ఆమోధించింది.. వర్గీకరణ అనేది 4 సంవత్సరాల, 7 నెలల, 4 రోజులు అమలులో వున్నది. 1991 లెక్కల ప్రకారం, 1947 నుండి 2000 వరకు (53 సంవత్సరాలు )వర్గీకరణ అమలులోనికి వచ్చేవరకు మాదిగలకు వున్న ఉద్యోగులు 23 వేలు. అయితే 2000 నుండి వర్గీకరణ అమలు జరిగిన కాలములో మాదిగలకు 23 వేల ఉద్యోగాలు వచ్చాయి. అయితే ఈ వీ చిన్నయ్య ఈ తీర్పు మీద సుప్రీం కోర్టు కు వెళ్ళాడు. 2004,నవంబర్, 5 వ తేదీన సుప్రీం కోర్టు లో వర్గీకరణ చెల్లదని తీర్పు నిచ్చింది. అయితే రవీందర్ సింగ్ మాదిగ పంజాబ్ గవర్నమెంట్ మీద కేసు వేసాడు. పంజాబ్ రాష్ట్ర గవర్నమెంట్ అప్పీల్ కు పోయింది. సివిల్ అప్లికేషన్ (సీఏ) 2317/2011అయితే సుప్రీం కోర్టులో అయిదుగురు సభ్యుల ధర్మశానం కలసి, ఈ విషయాన్నీ ఏడుగురు సభ్యుల ధర్మసానానికి తీసుకొని వెళ్లాలని సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ కు తెలియ జేసింది. ఏడుగురు సభ్యుల ధర్మాసనమ్,వర్గీకరణ సబబే అని తీర్పు నిచ్చింది. అయితే అది రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలి. తెలంగాణ ప్రభుత్వం ఇందుకు అనుమతించింది అని సభా ముఖంగా తెలియ జేశాడు. మేడ్ అధ్యక్షులు మురికి పూడి దేవపాల్ మాట్లాడుతూ... వర్గీకరణ అనేది 30 సంవత్సరాల ప్రతిఫలం. కాబట్టి మాదిగలందరు డప్పులకు, చెప్పులకే పరిమితం బాగా చదివి అన్ని రంగాల్లో ముందంజ వేయాలని తెలిపారు. ఈ సభలో లింగంగుంట్ల రాములు, ఓబులు, చేదూరి గంగయ్య, సింగ ప్రసాద్, ముటుకూరి రాజు, సిద్దెల నాసరయ్య, రమేష్, జాన్, ఇంకా మాదిగ మేధావులు తదితరులు పాల్గొన్నారు.